జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 93 | హైదరాబాద్, జనవరి 24 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధాని మోడీ

# మోడీ చేతుల మీదగా నేతాజీ విగ్రహావిష్కరణ

ఢిల్లీ :భారత దేశ చరిత్రలో జయంతి తప్ప వర్ధంతి లేని మహా వీరుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. నేతాజీ 125వ జయంతి. నేతాజీ జయంతిని పురష్కరించుకుని ఇవాళ ఢిల్లీలోని ఇండియా గేట్ దగ్గర నేతాజీ సుభాష్ చంద్రబోస్ హెూలోగ్రామ్ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. హెూలోగ్రామ్ విగ్రహంసైజ్ 28 అడుగుల ఎత్తు, 6 అడుగుల వెడల్పు ఉంటుంది. ఈ హెూలోగ్రామ్ విగ్రహం 30 వేల ల్యూమెన్స్ 4కె ప్రొజెక్టర్‌తో పనిచేస్తుంది. 90 శాతం పారదర్శకమైన హెూలోగ్రాఫిక్ స్క్రీన్ సందర్శకులకు కనిపించని విధంగా ఏర్పాటు చేశారు. నేతాజీ 125వ జయంతిని పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే వేడుకల్లో భాగంగా.. స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటానికి.. పరాక్రమానికి నివాళిగా గ్రానైట్‌తో తయారు చేసిన విగ్రహాన్ని కేంద్ర ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకుంది. అయితే గ్రానైట్ విగ్రహానికి సంబంధించిన పనులు పూర్తయ్యే వరకు.. ఈరోజు ఆవిష్కరింపబడిన ప్రదేశంలో నేతాజీ హెూలోగ్రామ్ విగ్రహం ఉంటుంది. బ్రిటీష్ చక్రవర్తి జార్జ్-5 విగ్రహం, 1968 వరకు ఇండియా గేట్ వద్దే ఉంది. 1938లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం 21 సంవత్సరాల పాటు అక్కడే ఉంది. అంటే మనకు స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా ఆ విగ్రహం అక్కడే ఉండేది. 1968లో ఇండియా గేట్ నుంచి ఆ విగ్రహాన్ని తొలిగించి, వాయువ్య ఢిల్లీలోని బురారీ సమీపంలో ఉన్న కరోనేషన్ పార్క్‌కు తరలించారు. అర్ధ శతాబ్దానికి పైగా ఖాళీగా ఉన్న ఈ ఛత్రం, ఇప్పుడు మరోసారి ప్రజలను ఆకర్షించనుంది. ఇక్కడే 28 అడుగుల ఎత్తు, 6 అడుగుల వెడల్పున్న గ్రానైట్‌తో చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఇండియా గేట్ దగ్గర నేతాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కేవలం జాతీయవాద గర్వకారణం మాత్రమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధంలో మన దేశం కోల్పోయిన ఒక విప్లవ నాయకుడికి నివాళులు అర్పించేందుకు భారతదేశం నిలబడిందని ప్రపంచానికి ఇచ్చే ఒక సందేశం కూడా. ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రధాని మోదీ క్షణికావేశంలో తీసుకోలేదని, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు చారిత్రక డాక్యుమెంట్స్ ను నిర్వహిస్తున్న వారితో తీవ్రమైన చర్చల ద్వారా ఈ నిర్ణయం తీసుకోబడినట్లు కేంద్రప్రభుత్వంలోని కొందరు ఉన్నతాధికారులు తెలిపారు. ఓ మాజీ విదేశాంగ కార్యదర్శి తెలిపిన ప్రకారం..., నేతాజీ విగ్రహం కూడా భారతదేశంయొక్క ధృవీకరణగా ఉంద. ఇది ఇకపై భారత్ పాశ్చాత్య సంస్కృతి లేదా ప్రమాణాల ద్వారా జడ్జ్ చేయబడదు అని సూచిస్తుంది. దేశ రాజధాని ఢిల్లీలో తొలిసారిగా నేతాజీ (మిగతా 3లో..)

# తెలంగాణ కేబినెట్ ఖాళీకి మోక్షమెప్పుడు..?

## ఈటల స్థానం కోసం నేతల మధ్య పోటీ!

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కేబినెట్‌లో ఏర్పడ్డ ఖాళీకి మోక్షం ఎప్పుడు.. మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్థానంలో రీప్లేస్ ఉన్నట్టా లేనట్టా.. ఉంటే ఎప్పుడు.. ఇస్తే అవకాశం ఎవ్వరికీ.. టిఆర్ఎస్ పార్టీలో ఇప్పుడు ఇది హాట్ టాపిక్‌గా మారింది. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మంత్రి మండలిలో మార్పులు చేర్పులు ఉంటాయన్న వార్తలు గుప్పుమంటున్నాయి. కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న పోస్ట్‌పై ఇప్పుడు ఉభయ సభల ప్రజాప్రతినిధుల్లో తెగ ఆసక్తి రేపుతోంది. తెలంగాణలో ఈటల రాజేందర్ తొలగింపు తరువాత చాలా కాలం ఆరోగ్య శాఖ పదవీ ఖాళీగానే ఉన్నా.. ఈ మధ్య ఆర్థిక శాఖ మంత్రి హరిష్ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు గులాబీ బాస్ కేసీఆర్. అవకాశం ఉన్నా.. కాని భర్తీ మాత్రం పూర్తి చెయ్యడం లేదు. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆ పదవిపైనే పడింది. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలతో పాటు సీనియర్ నేతలు



ఆశలు పెట్టుకున్నారు. ఆరోగ్య శాఖ పర్యవేక్షణపై ఏలోటు లేకున్నా.. ఒక పదవి భర్తీ అవకాశం ఉంది. కాబట్టి గులాబీ బాస్ ఎప్పుడు భర్తీ పై నిర్ణయం తీసుకున్నా ఆ పదవి దక్కయించుకునేందుకు చాలా మంది నేతలు పోటీ పడుతున్నారు. కేవలం నామినేటెడ్ పోస్టుల భర్తీపై దృష్టి పెట్టిన కేసీఆర్.. కేబినెట్ పై మాత్రం ఫోకస్ పెట్టడం లేదు.. కానీ, తాజాగా ఎమ్మెల్సీల భర్తీ సమయంలో కేసీఆర్ చూపించిన ఇక్వేషన్స్ చూస్తే మాత్రం పక్కా ఈసారి ఎమ్మెల్సీల్లో ఒకరికి స్థానం దక్కవచ్చని తెలుస్తోంది. ముఖ్య నేత ఒకరికి ఈటల రాజేందర్ స్థానం దక్కబోతున్నట్టు సమాచారం. ఈటల రాజేందర్ (మిగతా 3లో..)

## సయ్యద్ మోదీ టోర్నీలో పీవీ సింధు విజయం



ఢిల్లీ : సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో పీవీ సింధు మెరిసింది. మహిళల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ లో మాల్విక భన్సోద్ పై 21-13, 21 -16తో విజయం సాధించింది. బాబు బనారసి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ సింధు దూకుడుతో కేవలం 35 నిమిషాల్లోనే ముగిసింది. రెండుసార్లు ఒలింపిక్ మెడల్స్ సాధించిన సింధు ఆట ప్రారంభం నుంచి దూకుడు కొనసాగించింది. ప్రత్యర్థికి అవకాశమివ్వకుండా వరుస సెట్లను గెలుచుకుంది. ఇదే టోర్నీలో మెన్స్ సింగిల్స్ ఆర్నాడ్ మెర్కెల్, లుకాస్ క్లార్ బౌట్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉండగా అది రద్దైంది. వీరిలో ఒకరికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ కావడంతో నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేశారు.



## మానవి జీవితంలో టెక్నాలజీ ఒక భాగం

హైదరాబాద్: మానవ జీవితంలో టెక్నాలజీ ఒక భాగమైపోయిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని టీహబ్ లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ వార్షిక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అగ్రికల్చర్, హెల్త్ కేర్, డిఫెన్స్, స్పోర్ట్స్ వంటి వివిధ రంగాల్లో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోం దన్నారు. గ్రామీణ యువతకి స్కిల్స్ నేర్పిస్తూ... వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టీటా ప్రతినిధుల్ని అభినందించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతున్న ట్ల ఆంర్గనైజర్స్ తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 33 దేశాల నుంచి 10 వేలమందిపాల్గొంటున్నట్లు చెప్పారు.

## ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు కరోనా..!



ఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుకు ఆదివారం కరోనా సోకినట్లు గుర్తించారు. ఉపరాష్ట్రపతి అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పేర్కొన్నారు. 'ఈరోజు కోవిడ్ టెస్ట్ రిపోర్ట్‌లో ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుకు పాజిటివ్ అని తేలింది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. కోవిడ్ ప్రోటోకాల్‌ను అనుసరించి, ఒక వారం పాటు ఒంటరిగా హెూం ఐసోలేషన్‌లో ఉండాలని నిర్ణయించుకున్నారు. గతంలో తనను కలిసిన వారందరూ కూడా.. కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఉపరాష్ట్రపతి కోరారు. ఇదిలావుంటే, వార్తా సంస్థ ప్రకారం, పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ఇప్పటివరకు మొత్తం 875 మంది కరోనా పాజిటివ్‌గా గుర్తించారు. అదే సమయంలో, రాజ్యసభ సెక్రటేరియట్‌లో ఇప్పటివరకు 271 మందికి కరోనా సోకింది. సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి అంతకుముందు, ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ఆదివారం సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ, నేతాజీ మాతృభూమి పట్ల నిస్వార్థ అంకితభావాన్ని ప్రదర్శించారని అన్నారు. ఇండియా గేట్ వద్ద బోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా (మిగతా 2లో..)

## దేశంలో ప్రజా సేవకులు కనుమరుగయ్యారు..!



రంగారెడ్డి జిల్లా: దేశంలో ప్రజాసేవకులు కనుమరుగయ్యారన్నారు సీపీఎం నేతలు. మొదటి నుంచి ప్రజలకు ఎర్రజెండానే అండగా ఉంటుందన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయాంజల్ లో సీపీఎం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జెండా ఆవిష్కరించి ప్రారంభించారు నేతలు. దేశ ఆర్థిక వ్యవస్థ (మిగతా 3లో..)


## గాంధీకీ ఇష్టమైన గీతాన్ని తొలగించడం బాధాకరం: చిదంబరం



న్యూఢిల్లీ: ఈ యేడాది నుంచి 'బీటింగ్ రీట్రిట్ కార్యక్ర మం'లో 'అబైడ్ విత్ మి' అనే గీతాన్ని తొలగించడం పట్ల కేంద్ర ప్రభుత్వంపై పలువురు విపక్ష పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీకి ఇష్టమైన ఈ గీతాన్ని తొలగించడం చాలా బాధాకరమని మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం అన్నారు. సున్నితమైన ఆలోచనలను, ప్రజలను ప్రభుత్వం నిరాశపరిచిందని ఆయన అన్నారు. స్కాట్లాండ్‌కు చెందిన ఆంగ్ల కవి, గేయకారుడు హెన్రీ ఫ్రాన్సిస్ లైట్ ఈ గీతాన్ని 1847లో రాశారు. కాగా, 1950 నుంచి మన దేశంలో బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంలో పాడుతున్నారు. కాగా, ఈ ఏడాది నుంచి ఈ గీతాన్ని పాడటం లేదని తాజా భారత ఆర్మీ ప్రకటించింది.

## ప్రియాంకగాంధీ పడుతున్న..

# కష్టానికి ఫలితం దక్కుతుందా?



ఉత్తరప్రదేవశ్: ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజార్చుకుని మూడు దశాబ్దాలు దాటింది. 1985 ఎన్నికల్లో 269 స్థానాలు సంపాదించిన కాంగ్రెస్ పార్టీకి ఆ తర్వాత మూడెంకల సీట్లు సాధించడం దుర్లభంగా మారింది. 1989 ఎన్నికల్లో జనతాదళ్ 208 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీకి వచ్చినవి 94 సీట్లు మాత్రమే. మరోవైపు భారతీయ జనతాపార్టీ 57 సీట్లు గెల్చుకుంది. అది మొదలు అక్కడ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణిస్తూ వస్తోంది. ఇప్పుడెంత దయనీయమైన స్థితిలో ఉందంటే కనీసం పాతిక స్థానాలు వచ్చినా చాలు అన్నంతగా! తొమ్మిదో దశకం నుంచి ఉత్తరప్రదేశ్ రాజకీయాలు సమూలంగా మార్పు చెందాయి. అక్కడ కుల రాజకీయాలు పెరిగాయి. సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్‌సమాజ్ పార్టీలు అవతరించాక కాంగ్రెస్ ఓటు బ్యాంక్ మరింతగా తగ్గింది. కాంగ్రెస్‌కు అండగా ఉన్న దళితులు బహుజన్‌సమాజ్ పార్టీకి వెళ్లారు. బీసీ సామాజికవర్గం సమాజ్‌వాదీ పార్టీకి జైకొట్టింది.. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ అక్కడ అధికారంలోకి రావడం కల్ల. అయినను పోయిరావలె హస్తినకు అన్నట్టుగా .. అయినను ఎన్నికల్లో పోటీ చేసి తీరవలె అని అనుకుంది కాంగ్రెస్.. వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెల్చుకుని ఉనికిని కాపాడుకోవడానికి (మిగతా 3లో..)

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# కొత్రేపల్లిలో మైసమ్మ బోనాల జాతర ఉత్సవాలు

వికారాబాద్ బ్యూరో 23 జనవరి ప్రజాపాలన : గ్రామాన్ని చీడపీడల బారి నుండి రక్షించుకునేందుకు గ్రామ దేవతలను భక్తిప్రపత్తులతో ఆరాధిస్తారు. పాడిపంటలతో గ్రామమంతా సుఖశాంతులతో జీవించేలా రక్షించాలి తల్లీ అని మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన కొత్రేపల్లి గ్రామంలో వార్డు కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ ఆధ్వర్యంలో మైసమ్మ తల్లికి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్, కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి, మల్లేపల్లి నవీన్ కుమార్, కొండేటి క్రిష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ మాట్లాడుతూ కొత్రేపల్లి గ్రామ రక్షణార్థమే గ్రామ దేవతలకు బోనాల జాతర నిర్వహించామని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలోని మహిళలు, యువతులు వాకిళ్ళు శుభ్రం చేసి కళ్ళాపి చల్లి అంగరంగ వైభవంగా ఆకర్షణీయంగా రంగురంగుల ముగ్గులు పరిచారు. మహిళలు కొత్త కుండను పసుపు కుంకుమ బొట్లతో అలంకరించారు. అమ్మవారికి అర్పించేందుకు ప్రత్యేకంగా నైవేద్యం తయారు చేశారు. బోనంపై



వేప కొమ్మలు, దీప జ్యోతులతో తీసిన ఊరేగింపు కన్నులకు ఇంపుగా ఉంటుంది. కుటుంబ సభ్యులందరూ నూతన వస్త్రాలు ధరించి నూతనోత్సాహాన్ని పొందుతారు. బోనాల ఊరేగింపులో పోతురాజు విన్యాసాలు, డప్పు వాయిద్యాలు గ్రామ పరిసర ప్రాంతాలన్నీ ప్రతిధ్వనించాయి.

పూనకంతో లీనమైన జోగిని గ్రామానికి జరుగబోవు పీడలు, బాగోగుల గురించి వివరించారు. గ్రామస్థులు అడిగిన పలు అనుమానాలను పూనకంతో ఉన్న జ్యోగిని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలుగుట్ట నర్సిములు, బి.నర్సిములు, బి.యాదయ్య, జి.రాజు, వీరారెడ్డి, చంద్రారెడ్డి, గ్రామ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో కన్నారపు కుటుంబాన్ని పరామర్శించిన లోక్ జనశక్తి రాష్ట్ర అధ్యక్షుడు భీమారావు



జనగామ ప్రజాపాలన ప్రతినిధి : జనగామ జిల్లా కేంద్రంలో నీ అంబేద్కర్ నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కన్నారపు ఎల్లమ్మ కుటుంబాన్ని ఆదివారం నాడు పరామర్శించిన లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు. అనంతరం వారి కుమారులు, సామాజిక ఉద్యమకారులు పరశురాములు, ఉపేందర్, శివశంకర్ లకు ధైర్యం చెప్పి

వారి తల్లిదండ్రులు కీ:శే:కన్నారపు ఎల్లమ్మ – ఎల్లయ్యల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించి పరామర్శించిన వారిలో ప్రముఖ శస్త్ర నిపుణులు డాక్టర్ అలవాల చక్రపాణి ఉన్నారు

## ముష్టికుంట్ల గ్రామం లో ముమ్మరంగా ఇంటింటి జ్వరం సర్వే కార్యక్రమం



బోనకల్ , జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కరోనా నేపథ్యంలో ఆదివారం ఇంటింటికి ఫీవర్ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది .గ్రామంలో సర్వే నిర్వహించి జ్వరం ఉన్న వారికి కిట్స్ అందజేసినారు. అనంతరం సర్పంచ్ బిజాన్ బీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, ఎవరి ఇళ్లలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుంపులు గుంపులుగా చేరకుండా సామాజిక దూరం పాటించాలని, కరోనా పాజిటివ్ ఉన్న వాళ్ళు హెూమ్ ఐసోలేషన్లో ఉండాలని ఎవరికైనా దగ్గు జలుబు ఉన్నచో వెంటనే బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కరోనా టెస్ట్ చేయించుకోవాలని, గ్రామ ప్రజలకు తెలియచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ సెక్రటరీ ఎన్ రఘు, వార్డు నెంబర్ హుస్సేన్, ఆశాలు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్ మండలం లో పర్యటించిన జడ్పీ చైర్మన్

### పలు కుటుంబాలను పరామర్శించి, లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

బోనకల్, జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో నారాయణపురం, రావినూతల, పెద్ద బీరవల్లి, ఆళ్ళపాడు ,బోనకల్ గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా పరామర్శించిన కుటుంబాలకు రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు అందడం పై జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం పాటు పడే రాష్ట్ర ప్రభుత్వానికి రైతులందరూ రుణపడి ఉండాలిని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు 2,08,500/-రూపాయల విలువ చేసే 7 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి విద్య నేర్పిన గురువు, పిఆర్టియు జిల్లా నాయకులు, సీ ఎం ఓ రాజశేఖర్ మాతృమూర్తి ఎలగందుల సూర్యకాంతం ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచులు, గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సగరులు అన్ని రంగాల్లో రానించాలి




ఇబ్రహీంపట్నం జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో సీతారాం పేట్ తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షత తెలంగాణ రాష్ట్ర సగర సంఘం 5వ కార్యవర్గ సమావేశం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా నూతన సంవత్సర కాలెండర్ నీ ఆవిష్కరించారు. అదేవిధంగా గత నాలుగున్నర నెలల పరిధిలో సంఘం చేసిన కార్యక్రమ వివరాలు నివేదిక రూపంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి వివరించారు. సగరుల కులగనన పైలెట్ ప్రాజెక్ట్ కింద పూర్తయిన నల్గొండ జిల్లా సంఘానికి శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్రం మొత్తం విధిగా మూడు నెలలలో పూర్తి చేయాలని నిర్ణయించారు.ఇట్టి కులగణనలో భాగంగా ప్రతి సగర భందువుడి యొక్క వివరాలు మరియు ఇంసురన్స్ వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్, సగర, ప్రధాన కార్యదర్శి, గౌరక్క, సత్యం సగర, కోశాధికారి నాలబల బిక్షపతి సగర,, మహిళ అధ్యక్షురాలు పేదబుదుల మహేశ్వరి సగర,, ప్రధానకార్యదర్శి శ్రవంతి సగర,కూడా, కోశాధికారి పల్లవి సగర, గ్రేటర్ అధ్యక్షులు రవి సగర,గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి సగర,రాష్ట్ర యువజన కోశాధికారి రాము సగర,కార్యనిర్వహక కార్యదర్శి మహేందర్ సగర,, సంయుక్త కార్యదర్శి సాయి గణేష్ సగర, ఇతర రాష్ట్ర మరియు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



బోనకల్, జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి : మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ, మాజీ మంత్రివర్యులు నారా.లోకేష్ బాబు 40 వ పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ కేకు కట్ చేసి లోకేష్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేషబాబు తండ్రికి తగ్గ తనయుడు అని ,పార్టీ కోసం విశ్రాంతం లేని పోరాటం చేస్తూ కార్యకర్తల మనసుని గెలిచిన నిజమైన.నాయకుడు లోకేష్ బాబు అన్నారు.రెండుతెలుగు రాష్ట్రాలపార్టీ నిర్మాణంకోసం లోకేష్ సేవలు ఎంతో అవసరమని,ఆయనకు ఆ భగవంతుడు నిండు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ జిల్లా రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ ,తెలుగుదేశం నాయకులు,చేబ్రోలు జనార్దన్, చిత్రాల వెంకటేశ్వర్లు,వట్టికొండ నవీన్,వట్టికొండ సైదేశ్వరరావు, ఆలేటి చంద్రయ్య, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతం ఎన్ ఎస్ యు ఐ కృషి

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు సోహెల్



జన్నారం రూరల్, జనవరి 23,. ప్రజాపాలన:మండలంలోని రాంపూర్ గ్రామంలో ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ అదర్యంలో ఆదివారం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు సోహెల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని విద్య వ్యవస్థ బలోపేతం చేయడానికి విద్యార్థుల పక్షాన పోరాటం చెయ్యడానికి ఎన్ ఎస్ యు ఐ కృషి చేస్తుందని అన్నారు. నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పద్మ రావు, మండల నాయకులు అత్రం అభి నేమలికొండ వంశీ, అన్వేష్, జన్నారం ఇంచార్జి అభినయ్ గౌడ్ పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షులుగా కోతకొండ బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి గా కల్లెడ వెంకటేష్, ఉపాఅధ్యక్షులు ప్రసాద్, ప్రవీణ్, ప్రచార కార్యదర్శి సన్ని, కార్యదర్శి పల్లోకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుబాస్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఘనంగా జరిపిన ఎ ఐ ఎఫ్ బి

మందమర్రి జనవరి 23 ప్రజాపాలన ప్రతినిది: నేతాజి సుబాస్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా 3వజోన్ మందమర్రి లో ఉన్న సుబాస్ చంద్రబోస్ విగ్రహానికి ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ చెన్నూర్ నియోజక వర్గ కన్వినర్ ములకాల కనకయ్య ఆద్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంతంత్ర సమర యోదుడు అయిన సభాస్ చంద్రబొస్ అడుగు జాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని అతను దేశానికి చేసిన సేవలను గురించి వివరిస్తూ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాం శ్రీనివాస్వి హెచ్ పి ఎస్ , చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్ష్యలు రాం శ్రీనివాస్, పోగుల ఓదెలు తదితరలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు జూమ్ తరగతులు




ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు విధిగా ఆన్ లైన్ తరగతులు నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్య అధికారి శ్రీధర్ సుమన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపకులు వాట్సాప్/ జూమ్ / వేబెక్స్ / యూట్యూబ్ లింక్ తదితర ప్లాట్ ఫామ్ ల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలల బోధన, బోధనేతర, సిబ్బంది తప్పక కళాశాలలకు హాజరుకావాలని, గ్రూపుల వారీగా విద్యార్థులు ఆన్లైన్ తరగతుల హాజరు నమోదు చేసి జిల్లా కార్యాలయానికి వివరాలు పంపించాలన్నారు.ప్రి న్స పాళ్ళు పర్యవేక్షిస్తూ తగు సూచనలందించాలని అన్నారు.

## బైక్ దొంగతనాల వ్యక్తి ని అరెస్టు చేసిన మందమర్రి పోలీసులు



మందమర్రి జనవరి 23 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి పోలీసులు పాలచెట్టు ప్రాంతంలో వాహన తనీఖీలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని ఆపి విచారించగా ఆ వ్యక్తి కమర ప్రభాకర్ తండ్రి రామయ్య వయస్సు 29 కులం నేతకాని వృత్తి కూలి నివాసం జండా వెంకటాపూర్ నెన్నెల మండలం చెందిన వాడని హనాల దొంగతనం చేస్తున్న విషయం వెలుగులోనికి వచ్చిందని తెలిపారు. విచారణలో గత నెలలో తమ మిత్రుడితో కలిసి బైకులు దొంగతనం చేసింది తామే అని తెలిపినట్లు తెలిపారు. మందమర్రి , రామకృష్ణాపూర్ , మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిదిలోని 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని ఎస్ ఐ భూమేష్ తెలిపారు. నిందితుడు కమర ప్రభాకర్ కూలి పని చేస్తూ తాగుడు జల్సాలకు అలవాటు పడి ఏమి తోచక దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించి జల్సాగా బ్రతకాలని అనుకొని బైకు దొంగతనాలు మొదలు పెట్టి జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. గత నెలలో అతని స్నేహితుడితో కలిసి వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలో దొంగతనాలు చేసారని తెలిపారు. బైకు దొంగలను పట్టుకొవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మందమర్రి ఎస్ ఐ భూమేష్ను, ఎస్ ఐ రాజశేఖర్ ను మందమర్రి హెడ్ కాసిస్టేబుల్ బలు రామకృష్ణాపూర్ కానిస్టేబుల్ సంపత్ లను బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ అభినందించారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, జనవరి 23, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల యందు ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తదనంతరం నేతాజీ చిత్రపటానికి పూల మాలలు ఆవిష్కరించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, అందరికీ అందజేయడం జరుగుతుందని ఫిట్నెస్ సెంటర్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ సెంటర్ కమిటీ అధ్యక్షులు దార కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం శ్రీనాథ్, కోశాధికారి చంద్రగిరి లక్ష్మణ్,ఓం అష్టోత్తర యోగా పీఠ్ గురూజీ గుండావిజయ్ కుమార్ ఆర్య,అధ్యక్షులు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, కోశాధికారి మల్యాల శ్రీపతి,బాక్సింగ్ కోచ్ రాజేష్ మరియు సభ్యులు, మైదానంలో సాధకులు,క్రీడాకారులు, అందరూ పాల్గొన్నారు.

## యువత క్రీడల పై దృష్టి మళ్ళించాలి: బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి లో సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించగా ఆదివారం ముగిసాయి. ఈ క్రీడోత్సవాలు మొత్తం 10 టీములు పాల్గొనగా ఫైనల్లో ఈగల్స్ టీం మరియూ ఫంతర్ పోటీపడగా ఈగల్స్ టీం ఫైనల్ లో గెలుపొందింది. రన్నర్ గా పా%శీ%థర్స్ టీం నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు బి ఎన్ రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు దృష్టి మళ్లించాలని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని పేర్కొన్నారు. క్రీడల వల్ల శరీరక , మనసికంగా దృడంగా ఉంటామని అన్నారు. నాయకత్వ లక్షణాలు కూడా క్రీడల వల్ల లభిస్తుందన్నారు. నందివనపర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ని కూడా త్వరలోనే బి.ఎన్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. యువతకి బి.ఎన్ రెడ్డి ట్రస్టు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ , తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు పి.సుధాకర్ , మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ , రవి , క్రీడాకారులు ,ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు



# మోడీ చేతుల మీదగా నేతాజీ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహాన్ని 1975 జనవరి 23న ఎడ్వర్డ్ పార్క్‌లో ఏర్పాటు చేశారు. భారతదేశ రాజధానిలో స్థాపించిన తొలి నేతాజీ విగ్రహం ఇదే. అయితే నేతాజీ 125వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఇండియా గేట్ దగ్గర ప్రతిష్టిస్తామని ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే. నేతాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత గణతంత్ర వేడుకలు జనవరి 23న ప్రారంభించి, గాంధీ హత్యకు గురైన 30వ తేదీతో ముగిస్తామని అంతకుముందే ప్రభుత్వం స్పష్టం చేసింది. వీటితోపాటు అమర జవాను జ్యోతిని జాతీయ యుద్ధ స్మారకంలో విలీనం చేస్తామని ప్రకటించింది. అనుకున్నట్లుగా విలీనం చేసింది. దశాబ్ధాలుగా ఇండియా గేట్ వద్ద నిరంతరంగా వెలుగిన అమర జవాను జ్యోతిని విలీనం చేయుడం పట్ల దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. ఈ నిర్ణయం పలువురిని నిరాశకు గురి చేసింది. 1971 భారత్-పాక్ యుద్ధంలో అమరులైన జవాన్లకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ఈ జ్యోతిని ఏర్పాటు చేశారు. 1972 జనవరి 26న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈ జ్యోతి ప్రజ్వలన చేశారు.

**నేతాజీకి నివాళుర్పించిన ప్రధాని భారతీయుడుగా గర్విస్తున్నా 'మోడీ' ట్వీట్**

ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో నేతాజీ చిత్రపటం వద్ద పుష్పాలను ఉంచి నివాళులర్పించారు. నేడు స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన త్యాగం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నమస్కరిస్తున్నానని, దేశానికి ఆయన చేసిన స్మారక సహకారానికి భారతీయుడుగా గర్విస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. సుభాష్ చంద్రబోస్‌ను స్మరించుకుంటూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ట్వీట్ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా భారత దేశం ఆయనకు నివాళులు అర్పిస్తుందని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిఇలా ఉండగా సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని గణతంత్ర దినోత్సవాలను ఆదివారం నుంచే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఇండియా గేట్ వద్ద నేతాజీ హెూలోగ్రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అక్కడ గ్రానైట్‌తో విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు ఈ మధ్యే ప్రధాని ప్రకటించారు. ఆ గ్రానైట్ విగ్రహం నిర్మాణం అయ్యేంత వరకూ ఆ ప్రాంతంలో హెూలోగ్రాం ప్రతిమ ఉండనుంది.

## దేశంలో ప్రజా సేవకులు కనుమరుగయ్యారు

(మొదటి పేజీ తరువాయి)

ఛిన్నాభిన్నం కాకుండా ఆనాడు నిలబెట్టింది.. కార్మికుల హక్కులను కాపాడింది కమ్యూనిస్టులేనన్నారు. జనంకోసం పోరాడిన ఘనచరిత్ర వామపక్షాలదేనన్నారు.

## తెలంగాణ కేబినెట్ ఖాళీకి మోక్షమెప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేత కాబట్టి అటు ఎంపీ పదవిలో ఉన్న బండ ప్రకాష్‌ను ఆ పదవికి రాజీనామా చేయించి ఎమ్మెల్సీ చేయడంతో ఇక మంత్రి పదవి ఆయన్నే వరిస్తుంది అనేది రాజకీయ వర్గాలు ఫిక్స్ అయిపోయాయి. కానీ, అటు ఎమ్మెల్సీగా మాజీ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా ఆ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఇద్దరిలో ఒకరికి కేబినేట్ లో బెర్త్ పక్కా అని సమాచారం. ఉన్న ఒక్క పదవి భర్తీ తో కేసీఆర్ ఉరుకుంటారా లేదా కేబినెట్ ప్రక్షాళన చేస్తారా అనే ఆలోచనలు కూడా టీఆర్ఎస్ వర్గాల్లో మొదలయింది .అలా కేబినెట్ బెర్త్ పూర్తి చేస్తే ఉన్న మంత్రుల్లో కొందరికి ఉద్వాసన తప్పదనే టాక్ కూడా వినిపిస్తోంది. అలా జరిగితే వచ్చే అవకాశం కోసం జిల్లాల వారిగా సీనియర్ ఎమ్మెల్యేలు లైన్ లో ఉన్నారు. అయితే, ఇలా ఎవరికి వారు లెక్కలు వేస్తుంటే ఇంతకు కేసీఆర్ భర్తీ చేస్తారా లేదా ఇలాగే ఈ పీరియడ్‌ని పూర్తి చేస్తారా అనే అనుమనలు కూడా లేకపోలేదు. మార్చి నెలలో బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయి. కాబట్టి ఒకవేళ కేసీఆర్ కేబినెట్ విస్తరణ చేస్తే వచ్చే నెలలోనే చేస్తారనే టాక్ కూడా జోరుగా వినిపిస్తోంది.

## ఉద్యోగుల జోలికి వస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లుచుకుంటుంది



కాకినాడ , ప్రజాపాలన ప్రతినిధి జనవరి 23 : ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరించి ఉద్యగుల సమస్యలు పరిష్కరించక అనకతొక్కితే జగన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఏఐటీయూసీ నేత తాటిపాక మధు తెలిపారు.ఆదివారము ఉదయము కాకినాడ %చీ+టా% హెూమ్ లో %బా=జ% సాధన సమితి అద్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశము జరిగింది .దీనికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ ,%బాఖ% రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాజు ,అధ్యక్షులు ఎం.శ్రీను వున్నారు.మధు మాట్లాడుతూ మనపై ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారంపై అన్ని సంఘాలు ఐక్యగా ఉండి గ్రామా గ్రామాన ప్రభుత్వం చేస్తున్న మోసం పై ప్రచారం చేయాలన్నారు .మీరు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ ,సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. దీనిలో మున్సిపల్ నాయకులూ బొబ్బిలి శ్రీనివాసరావు ,తుపుకల లక్షిమి నారాయణ,%చీ+టా% నాయకత్వం పశువులేటి శ్రీవాస్ రావు ,రామ్ మోహన్ రావు తదితరులు పాల్గున్నారు

## రౌడీ బాయ్స్ చిత్ర యూనిటీ సందడి



రాజమండ్రి సిటీ ప్రజా పాలన ప్రతినిధి : సందడి చేసిన రౌడీ బాయ్స్ చిత్ర యూనిట్ వెంకటేశ్వర క్రియేషన్స్ రూపొందించిన రౌడీ బాయ్స్ చిత్ర యూనిట్ శనివారం రాజమండ్రిలో సందడి చేసింది. దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రంలోఆశిష్, అనుపమ పరేమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించారు. హర్ష కోనుగంటి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. రాజమహేంద్రవరంలో రౌడీ బాయ్స్ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని చిత్ర హీరో ఆశిష్, చిత్ర దర్శకుడు హర్ష కోనిగంటి, చిత్రంలో నటీనటులు చిత్రం ప్రదర్శించే శ్యామల థియేటర్ కి విచ్చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా చిత్ర హీరో ఆశిష్ మాట్లాడుతూ యూత్ ఎంటర్ టైనర్ తో సాగే ఈ చిత్రాన్ని యువతను బాగా ఆకట్టుకొంటోందన్నారు. అన్ని ప్రధాన కేంద్రాల్లో ఈ చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లు కళకళలాడుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిత్రం విజయవంతం చేసిన ప్రేక్షకులకు ఈ సందర్భంగా యూనిట్ కృతజ్ఞతలు తెలియజేసింది. అన్ని వర్గాల ప్రేక్షకులకు మెచ్చే విధంగా మరిన్ని చిత్రాలలో నటిస్తానని చిత్ర హీరో ఆశిష్ తెలిపారు కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ సినిమాను అలరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వింటేజ్ క్రియేషన్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రతినిధులు, శ్యామల థియేటర్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన బైక్ ను నడిపిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట రూరల్ ధర్మవరపాడు తం డా జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి: మండలపరిధిలో ధర్మవ రప్పాడు తండాకి చెందిన బాణవతు భాషా ( సాయి కుమార్ ) నూతన బైక్ ను స్వయంగా నడిపి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవి ప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు. సామినేని ఉదయభాను.

## ప్రియాంకగాంధీ పడుతున్న.. కష్టానికి ఫలితం దక్కుతుందా?

(మొదటి పేజీ తరువాయి)

తాపత్రయపడుతోంది. ఆ భారాన్ని తన భుజస్కంధాల మీద వేసుకున్న ప్రియాంకగాంధీ అహర్నిశమూ అందుకోసం కష్టపడుతు న్నారు. గెలుపు కోసం సరికొత్త వ్యూహాలను పన్నుతున్నారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం దక్కాలంటే ఇప్పుడున్నవారితో సాధ్యం కాదని తెలుసుకున్న ప్రియాంక కొత్తవారికి అవకాశాలిచ్చారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రకటించిన మొత్తం 166 మంది అభ్యర్థులలో 119 మంది పూర్తిగా కొత్తవారు. అలాగే 40 శాతం సీట్లను మహిళలకు కేటాయించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. యువతకు పెద్ద పీట వేశారు. సామాజిక సమస్యలపై పోరాటం చేసిన వారిని గుర్తించి వారికి టికెట్లు కేటాయించారు ప్రియాంక. వెనుకబడిన వర్గాలు, దళితుల సమస్యలపై పోరాటం సాగిస్తున్నవారిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తల్లి ఆశాసింగ్‌కు, పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సదాఫ్ జాఫర్‌కు , ఆశా కార్యకర్తల కోసం పోరాడి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ సభలో భౌతిక దాడికి గురైన పూనం పాండేకు, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన రామ్ రాజ్ గోండ్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. వీరంతా రాజకీయాలకు కొత్త.. అలాగే అసెంబ్లీకి కూడా తొలిసారి పోటీ చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో కాంగ్రెస్‌కు పూర్తి ఆధిక్యం వస్తుందని ఎవరూ అనుకోవడం లేదు. ప్రియాంకగాంధీకి కూడా ఆ నమ్మకం లేదు. 1988 జూన్ నుంచి 89 డిసెంబర్ వరకు అక్కడ కాంగ్రెస్ అధికారంలో ఉంది. నారాయణ్ దత్ తివారీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠం దక్కకపోయినా బలం పెంచుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ వెళుతోంది. మరో రెండేళ్లలో వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ఈ గెలుపు టానిక్‌లా పని చేస్తోందని అనుకుంటోంది. 2004 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కు తొమ్మిది స్థానాలు వచ్చాయి. 12 శాతం ఓట్లను సాధించగలిగింది. అప్పుడే ఇతర పార్టీలను కలుపుకుని యూపీఏగా ఏర్పడి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. 2009కి వచ్చేసరికి ఓట్ల శాతాన్ని 18.3కు పెంచుకుంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 21 లోక్‌సభ సీట్లను గెల్చుకోగలిగింది. 2014 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ సీన్ మారిపోయింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల శాతం కేవలం ఏడున్నరే! గెల్చుకున్న సీట్లు కూడా రెండంటే రెండే! 2019 ఎన్నికల్లో అయితే మరీ దారుణం. ఆరున్నర ఓట్ల శాతంతో కేవలం ఒకే ఒక్క సీటు గెల్చుకుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న అమేథిలో కూడా ఓడిపోయింది. పైగా ఓడిపోయింది రాహుల్‌గాంధీ కావడం గమనార్హం. రాహుల్‌గాంధీనే ఓడిపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నిరాశ నిస్పృహలు ఆవరించాయి. నాయుడు అభినందించారు. ఈమేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేశారు. "దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించినందుకు బోస్‌కు రుణపడి, జాతికి నిస్వార్థ సేవ చేయడం పట్ల నేతాజీ అచంచలమైన ధైర్యాన్ని గౌరవించటానికి మేము ఈ రోజును పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నాము." అంటూ వెంకయ్యనాయుడు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మంది ఇతర పార్టీలలోకి వెళ్లిపోయారు. పార్టీకి దూరమైనవారందరినీ మళ్లీ దగ్గర తీసుకుంటున్నారు ప్రియాంక. ఎన్నికల మేనిఫెస్టోను కూడా పకడ్బందీగా రూపొందించారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసింది కాంగ్రెస్. అలాగే లక్షన్నర ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేస్తామని చెప్పింది. కాలేజీలు, యూనివర్సటీలను అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చింది. ద్వేషాన్ని వ్యాప్తి చేయమని, ప్రజలను ఏకతాటిపైకి తెస్తామని కాంగ్రెస్ పేర్కొంది. మరి ప్రియాంక పడుతున్న కష్టానికి ఫలితం దక్కుతుందా? పూర్వ వైభవం సంగతి అటుంచి కనీసం ఉనికినైనా కాపాడుకోగలుగుతుందా? ఓట్ల శాతాన్ని పెంచుకోగలుగుతుందా? అన్నది చూడాలి!

## ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు కరోనా..!


(మొదటి పేజీ తరువాయి)

## సేవ యే మా లక్ష్యం సేవ యే మా మార్గం





మధిర : వల్లూరి పౌండేషన్- హైదరాబాద్, వారి ఆధ్వర్యంలో మధిర సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు, కోమటిడి శ్రీనివాసరావు, ధ్యాన చక్ర హీలింగ్ పీఠం వ్యవస్థాపకులు రామకృష్ణ తిలక్ గారికి "భారత్ సేవా రత్న అవార్డు" సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తున్న మధిర సేవా సమితి కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, శ్రీ ధ్యానం చక్ర హిలింగ్ పీఠం అధ్యక్షులు శ్రీ మహాకాళి రామకృష్ణ తిలక్ "వల్లూరి ఫౌండేషన్ వేదిక, చైర్మన్ శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్- నందు ఈరోజు "భారత్ సేవా రత్న అవార్డు" హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులు ముషి రాబాద్ ఎమ్మెల్యే ముత్తా గోపాల్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గారు, సినీ నటుడు కిరణ్ , బిగ్ బాస్ ఫోర్ మానస్ పాల్గొన్నారు

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 24, జనవరి 2022


# ఎన్నదగిన తీర్పు

మన దేశంలో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం ప్రతిభకు అవరోధంగా మారిందని, అది సమానావకాశాలను దెబ్బతీస్తున్నదని వాదించేవారికి సుప్రీంకోర్టు తాజా తీర్పు కళ్లు తెరిపించాలి. మెడికల్, డెంటల్ కోర్సుల్లో యూజీ, పీజీ అభ్యర్థుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ప్రవేశపరీక్ష నీట్‌లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ తీర్పు వెలువడింది. ఓబీసీ కోటా, ఆర్థికంగా వెనకబడినవారి కోటా సక్రమమైనవేనని ఈ నెల 7న మధ్యంతర ఉత్తర్వులిచ్చిన సుప్రీంకోర్టు గురువారం అందుకు సంబంధించిన పూర్తి స్థాయి తీర్పును వెల్లడించింది. ఎంబీబీఎస్‌లో కోటాను వినియోగించుకుని పట్టభద్రులైనవారిని ఇక వెనకబడినవారిగా పరిగణించాల్సిన అవసరం లేదని, పీజీ అడ్మిషన్లకు కేవలం ప్రతిభే గీటురాయిగా ఉండాలని పిటిషనర్లు వాదించారు. పీజీ స్థాయిలోనూ, సూపర్ స్పెషాలిటీ స్థాయిలోనూ అత్యున్నత శ్రేణి నైపుణ్యం, పరిజ్ఞానం అవసరమవుతాయని... వీటిని బేఖాతరు చేసి కోటా అమలు చేయడం వల్ల జాతీయ ప్రయోజనాలు దెబ్బతింటాయన్నది పిటిషనర్ల ఆందోళన. 2021%--%22 విద్యా సంవత్సరం కోసం నిర్వహించే నీట్ పరీక్షకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓబీసీ కోటా ఉత్తర్వులివ్వడాన్ని కూడా ఎత్తిచూపి, ఆ విధంగా చూసినా అది చెల్లుబాటుకాదని వాదించారు. ఆట మొదలయ్యాక దానికి సంబంధించిన నిబంధనలు ఎలా మారతాయన్నది పిటిషనర్ల ప్రశ్న. ఈ తీర్పులో జస్టిస్ ధనంజయ వై. చంద్రచూడ్, జస్టిస్ ఏఎస్ బొప్పన్నలతో కూడిన ధర్మాసనం సవివరమైన తీర్పునిచ్చింది. కోటా అమలుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడానికి రాజ్యాంగ పరంగా 15(4), 15(5) అధికరణల కింద ప్రభుత్వానికి తిరుగులేని అధికారం ఉన్నదని చెబుతూ 15(1) అధికరణలో సూచించిన 'సుదృఢమైన సమానత్వం' సాధనకు ఈ నిర్ణయం అనుగుణమైనదేనని వివరించింది. అసలు పరీక్షల్లో సాధించే మార్కులు ప్రతిభకు కొలమానమా, కాదా అనే అంశాన్ని కూడా లోతుగా పరిశీలించాలని ధర్మాసనం అభిప్రాయపడింది. అత్యధిక మార్కులు సాధించిన వ్యక్తి మంచి పనులకు ఆ ప్రతిభను వినియోగించనప్పుడు అతన్ని ప్రతిభావంతుడనవచ్చునా లేదా అని జస్టిస్ చంద్రచూడ్ సంధించిన ప్రశ్నకు ఎవరి దగ్గరా జవాబుండదు. నీట్ ప్రవేశాల్లో కోటా అమలుపై దాఖలైన పిటిషన్లలో లేవనెత్తిన అంశాలు నిజానికి చాలా పాతవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ రామారావు బీసీ కోటా అమలుకు చర్యలు తీసుకున్నప్పుడూ... మాజీ ప్రధాని స్వర్గీయ వీపీ సింగ్ మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసినప్పుడూ వాటిని వ్యతిరేకించినవారు 'ప్రతిభ' వాదనే లేవదీశారు. కోటా కింద ఎంపికయ్యేవారంతా ఎలాంటి తెలివితేటలూ లేనివారని, వారికి అవకాశాలు కల్పిస్తే ప్రతిభ కలిగిన తామంతా రోడ్డున పడతామని వాదించారు. దేశంలో శతాబ్దాలుగా వేళ్లూనుకున్న కుల వ్యవస్థ కారణంగా అట్టడుగు వర్గాలు సామాజిక అణచివేతకు గురయ్యాయి. పర్యవసానంగా విద్యాగంధానికీ, అందువల్ల కలిగే ఫలాలకూ దూరమయ్యాయి. ఎదుగూబొదుగూ లేకుండా మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలోనే 'వ్యవస్థీకృత అవరోధాల' కారణంగా వెనకబడిన వర్గాలకు సమానావకాశాలు దక్కకుండా పోయాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవస్థీకృత అవరోధాలు కేవలం ఆ వర్గాలకు అన్యాయం చేయడం మాత్రమే కాదు... దేశ పురోగతిని కూడా ఆటంకపరిచాయన్నది చేదు నిజం. మెజారిటీ పౌరులకు ప్రవేశంలేని... వారి ప్రమేయంలేని వ్యవస్థ ఏలుబడిలో ఉన్న దేశం ప్రపంచంలో అగ్రగామిగా ఉండగలదా? నీట్ వంటి పరీక్షలు అభ్యర్థు లందరికీ సమానావకాశాలు ఇస్తాయన్నది వాస్తవమే కావొచ్చు. కానీ ఆ సమానావకాశాల ద్వారా లబ్ధి పొందేందుకు అనువైన వాతావరణం కొన్ని వర్గాలకు కొరవడినప్పుడు అవి అర్థరహిత మవుతాయి. అక్కడే కోటా అవసరమవుతుంది. వ్యక్తుల్లో కనబడే ప్రతిభలో నిగూఢమైన వారసత్వ నేపథ్యం ఉంటుందని, దాన్ని ఒకరి స్వయంకృషిగా మాత్రమే అర్థం చేసుకోవడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడటం గమ నించదగ్గది. శతాబ్దాల అసమానతలు సృష్టించిన సామాజిక అంతరాలను సాధ్యమైనంతవరకూ తగ్గించాలంటే అవకాశాలను అందుకోవడంలో విఫలమవుతున్నవారికి ఆలంబనగా ఉండాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగం రిజర్వేషన్ల విధానానికి చోటిచ్చింది. ఈ రిజర్వేషన్లను మొదట్లోనే ఎస్సీ, ఎస్టీలతోపాటు సామాజికంగా వెనకబడిన కులాలకు కూడా కల్పించి ఉంటే బాగుండేది. రాజ్యాంగంలోని 15, 16 అధికరణలు కేంద్ర ప్రభుత్వానికి అందుకు అవకాశమిచ్చాయి కూడా. కానీ మన పాలకులు నిర్లక్ష్యం చేశారు. జనతాపార్టీ పాలనలో 1979లో సామాజికంగా వెనకబడిన కులాలను గుర్తించేందుకు మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ ఏడాది వ్యవధిలోనే నివేదికను సమర్పించింది. కానీ దాదాపు మరో దశాబ్దంపాటు అది ఫైళ్లకే పరిమితమయింది. చివరకు 1989లో నాటి వీపీ సింగ్ సర్కారు ఆ కమిషన్ సిఫార్సులకు బూజు దులిపి అమల్లోకి తీసుకొచ్చింది. విద్యా ఉద్యోగావకాశాల్లో కల్పించే కోటాను అందుకోలేని కులాలు ఈనాటికీ ఉన్నాయంటేనే సమానత్వ సాధనకు మనం ఎన్ని వేల యోజనాల దూరంలో ఉన్నామో ఆలోచించు కోవాల్సిందే. ప్రతిభవంటి నిరర్థకమైన వాదనలకు తాజా తీర్పు అడ్డుకట్ట వేయగలిగితేనే అలాంటి సమానత్వ భావన దిశగా మనం కదులుతున్నట్టు లెక్క.

# యూపీలో మండల్ శక్తుల తిరుగుబాటు



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సంభవిస్తున్న పరిణామాలు భారతీయ జనతా పార్టీని కలవరపరుస్తున్నాయి. హిందూత్వకు ఒక గట్టి ప్రతిఘటనగా లౌకిక విలువలు, మత బహుళత్వం పునరుత్థానమయ్యేందుకు చరిత్రాత్మక రైతు ఉద్యమం దోహదం చేయగా, సామాజిక న్యాయం ఎజెండాను పునరుద్ధరించాలని ఇతర వెనుబడిన తరగతుల (ఓబీసీ) వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామాలు యూపీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీకి తీరని నష్టం కలిగించనున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రైతు ఉద్యమం పశ్చిమయూపీలో జాట్‌లు, ముస్లింలను ఏకం చేసింది. ప్రజలను కుల మతాల వారీగా విడదీసే బీజేపీ రాజకీయాలకు అడ్డుకట్ట వేసింది. ముజాఫర్‌నగర్‌లో మతోన్మాద అల్లర్ల నేపథ్యంలో యూపీ ప్రజల్లో మతపరమైన చీలికలను సృష్టించడం ద్వారా 2014 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విశేషంగా లబ్ధి పొందింది. హిందూ%--%-ముస్లిం వైషమ్యాలకు తోడు తీవ్రస్థాయిలో ప్రజ్వరిల్లిన జాతీయవాద మనోభావాలు 2017 అసెంబ్లీ, 2019 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ విజయాలకు తిరుగులేని విధంగా తోడ్పడ్డాయి. ముస్లింలతో తమ సంప్రదాయ రాజకీయ మైత్రిని విడనాడిన జాట్ రైతులు ఆ రెండు ఎన్నికలలో బీజేపీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. ఎన్నికల విజయాలతో ఆ పార్టీ తన హిందూత్వ ఎజెండాను మరింతగా ముందుకు తీసుకువెళ్ళింది. ముస్లింల మత విశ్వాసాలపై దాడి చేసింది. వారి ఆహార, చివరకు వస్త్ర ధారణ అలవాట్లను కూడా తెగనాడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త సాగుచట్టాలు మతాలకు అతీతంగా రైతులందరినీ సమైక్యపరిచాయి. పశ్చిమ యూపీలో రైతుల మధ్య మతాలకు అతీతంగా పునరుజ్జీవమైన సమైక్యత ముజఫర్‌నగర్‌లో జరిగిన కిసాన్ మహాపంచాయత్‌లో సంపూర్ణంగా ప్రతిబింబించింది. రాకేష్ తికాయిత్ 'అల్లా హూ అక్బర్' అని ఎలుగెత్తినప్పుడు మహాపంచాయత్‌లో పాల్గొన్న రైతులు అందరూ ముక్తకంఠంతో హర హర మహదేవ్ అంటూ ప్రతిస్పందించారు. లౌకికవాదానికి ప్రధానమైన ఈ మత బహుళత్వం ప్రజలను మతాల వారీగా విడదీసే హిందూత్వ ఎజెండాకు పూర్తిగా విరుద్ధమైనది. 'విద్వేషమే బీజేపీ రాజకీయాల ప్రమాణ చిహ్నం' అని రాకేశ్ తికాయత్ వ్యాఖ్యానించాడు. ప్రజల్లో వెల్లివిరిసిన ఈ మత సమైక్యత యూపీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలను ప్రతికూలంగా ప్రభావితం చేయనున్నది. ఈ వాస్తవాన్ని గుర్తించినందునే తాము తీసుకొచ్చిన కొత్త సాగు చట్టాలను మోదీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అయితే అప్పటికే చాలా జాప్యం జరిగింది. రైతు ఉద్యమంతో పాటు సామాజిక న్యాయ ఎజెండా పునరుద్ధరణ కూడా ప్రకంపనలు సృష్టిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మంత్రి మండలి నుంచి వైదొలిగి, బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన ముగ్గురు మంత్రులు- స్వామి ప్రసాద్ మౌర్య, దారాసింగ్ చౌహాన్, ధరం సింగ్ సైనీ-తో సహా పలువురు బీజేపీ శాసనసభ్యులే సామాజిక న్యాయ ఎజెండాను సమగ్రంగా అమలు పరచాలని పట్టుబడుతున్నారు.

యోగి ప్రభుత్వం నుంచి వైదొలిగిన ముగ్గురు మంత్రులు తమ తమ సామాజిక వర్గాలలో గణనీయమైన పలుకుబడి ఉన్నవారు. గతంలో బీజేపీ ఎన్నికల విజయాలకు వారు విశేషంగా సహాయపడినవారే. సామాజిక న్యాయం పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదన్నది వారి ఆరోపణ. 'సామాజిక పునర్నిర్మాణం కంటే సామాజిక న్యాయానికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. హిందూత్వ లక్ష్యాల సాధనకు అవసరమైన సంఖ్యాధిక్యతలను వెనుకబడిన కులాలు, దళితుల మద్దతుతో సమకూర్చుకోవడమే బీజేపీ పునర్నిర్మాణ కార్యక్రమం. అగ్రకులాల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యమని వారు విమర్శించారు. యోగి ప్రభుత్వం మైనారిటీల శ్రేయస్సును విస్మరించి ఉన్నత కులాల వారినే అన్ని విధాల ప్రోత్సహిస్తుందని స్వామి ప్రసాద్ మౌర్య తదితరులు ధ్వజమెత్తారు. మైనారిటీల పట్ల అన్ని విషయాలలోనూ వివక్ష చూపడం సాధారణమైపోయిందని వారు పేర్కొన్నారు. ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల విషయంలో కూడా యూపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం లేదు. విద్యా ఉద్యోగాలలో ఆ బడుగు వర్గాలకు రిజర్వేషన్లను అర్హులైన అభ్యర్థులు లేరనే సాకుతో అమలుపరచడం లేదు. తమకు న్యాయబద్ధంగా దక్కవలసిన రిజర్వేషన్లు దక్కకపోవడం పట్ల ఆ సామాజిక వర్గాలలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఉద్యోగ నియామకాలలో తమ పట్ల పూర్తి ఉదాసీనత చూపడం వారిని ఆందోళనకు గురిచేస్తోంది. ఉన్న ఉద్యోగాల విషయంలో కూడా తమకు న్యాయం చేయకపోతే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తన సొంత ఠాకూర్ కులస్తులకే అన్నిటా అగ్ర ప్రాధాన్యం ఇవ్వడం పట్ల మిగతా సామాజిక వర్గాలలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. రాజకీయ, పాలనా రంగాలలో కీలక పదవులు అన్నిటిలోనూ ఠాకూర్లే కనిపిస్తున్నారు. యూపీ సమాజంలో వారి ప్రాబల్యం పెరిగిపోతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. గమనార్హమైన విషయమేమిటంటే తమ ఓట్ల ఆధారంగా అధికారానికి వచ్చిన హిందూత్వవాదులు అగ్రకులాలకే అధిక ప్రాధాన్యమిస్తూ తమ శ్రేయస్సును ఉపేక్షిస్తున్నారని ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు గట్టిగా విశ్వసిస్తున్నారు. కేవలం మైనారిటీలనే కాకుండా వెనుకబడిన కులాలు, దళితులను సైతం హిందూత్వ అణచివేస్తుందనే సత్యాన్ని అర్థం చేసుకుంటున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. నిరుద్యోగిత అంతకంతకూ పెచ్చరిల్లిపోతోంది. ధరలు భరించలేని విధంగా పెరిగిపోతున్నాయి. ఆహార భద్రత కొరవడుతోంది. ఆరోగ్య సంక్షోభం సరేసరి. ఈ సమస్యలన్నీ ఉత్తరప్రదేశ్ ప్రజలు అందరినీ వేధిస్తున్నాయి. అయితే మరెవ్వరికంటే వెనుకబడిన కులాలు, అణగారిన వర్గాల వారే వాటి భారాన్ని ఎక్కువగా చవిచూస్తున్నారు. కొవిడ్-19 రెండో దశ తీవ్రత యూపీ ప్రజలను ఇప్పటికీ భయకంపితులను చేస్తోంది. వైద్య సదుపాయాలు, మందుల కొరతతో కుటుంబసభ్యులు, ఇతర ఆప్తులను కోల్పోవలసి రావడం చాలామందిని అంతులేకుండా బాధిస్తూనే ఉంది. సార్స్ కోవ్-2 రూపాంతరమైన ఒమైక్రాన్ ప్రస్తుతం విజృంభిస్తున్నప్పటికీ ఆ పరిస్థితులలో ఇప్పటికీ మెరుగుదల లేకపోవడం వారిని అమితంగా కలవరపరుస్తోంది. మహమ్మారిని అదుపు చేయడంలో యోగి ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోయిందనే భావం ప్రజల్లో బలంగా ఉంది. కులాల వారీగా జనాభా గణన నిర్వహించాలన్న ఓబీసీ నాయకుల డిమాండ్‌ను అటు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వమూ, ఇటు లక్నోలోని యోగి సర్కార్ రెండూ నిర్ద్వంద్వంగా తిరస్కరించడాన్ని సంబంధిత వర్గాల ప్రజలు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఈ తిరస్కరణ తమను అవమానించడమేనని వారు ఆగ్రహిస్తున్నారు. వారి ఆగ్రహం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఎంతైనా ఉంది. దీనికి తోడు తమ పార్టీ అధికారానికి వస్తే మూడు నెలలలోగా బీసీ జనాభా గణన నిర్వహిస్తామని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. ఓబీసీలు ఇప్పటికే ఆయన వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది బీజేపీకి ప్రతికూల పరిస్థితిని సృష్టిస్తుందనడంలో సందేహం లేదు. యోగి పాలనలో తమ సామాజిక, ఆర్థిక పరిస్థితులు దిగజారిపోవడం వల్ల వెనుకబడినకులాల వారిలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. బీజేపీ నుంచి వైదొలగి హిందూత్వను వ్యతిరేకించాలని వారు తమ ప్రజాప్రతినిధులపై ఒత్తిడి చేస్తున్నారు. హిందూత్వ భావజాలమే తమకు అస్తిత్వ సంక్షోభాన్ని సృష్టించిందని ఆ నాయకులూ గ్రహిస్తున్నారు. అందుకు వారు బీజేపీ నుంచి వైదొలుగుతున్నారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల శ్రేయస్సుకు కీలకమైన సామాజిక న్యాయం ఎజెండాను బీజేపీ పూర్తిగా ఉపేక్షిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. రైతు ఉద్యమ లౌకిక విలువలు, మత సామరస్యం, ఓబీసీ నాయకుల సామాజిక న్యాయ ఎజెండా బీజేపీకి ఒక ప్రతికూల పరిస్థితిని సృష్టించాయి. ఈ కారణంగా ఎన్నికల రాజకీయాల సంక్లిష్టతలను గతంలో వలే అధిగమించగలగడం హిందూత్వ పార్టీకి అసాధ్యంగా ఉంది. ఇది వారిని తీవ్రంగా కలవరపరుస్తోంది. హిందూత్వ లక్ష్యాల సాధనకు కీలకమైన ఓబీసీల మద్దతు బీజేపీకి ఏ విధంగానూ లభించని పరిస్థితి ఏర్పడింది. యూపీ అసెంబ్లీ ఎన్నికలు 80 శాతం మందికి, 20 శాతం మందికి మధ్య జరగనున్న పోరాటమని యోగి ఆదిత్యనాథ్ అభిర్ణించారు. ఆ గణాంకాలు రాష్ట్ర జనాభాలోని హిందువులు, ముస్లింల నిష్పత్తిని ప్రతిబింబిస్తున్నాయనేది అందరికీ తెలిసిన వియమే. ఆ వ్యాఖ్య ద్వారా ముస్లింల పట్ల హిందూత్వ దృక్పథ మేమిటో మరోసారి విశదమయింది. సామాజిక న్యాయాన్ని కూడా అది వ్యతిరేకిస్తుందనే విషయం కూడా అందరికీ అర్థమయింది. సామాజిక న్యాయ ఎజెండా పునరుద్ధరణ మండల్ వెర్సస్ కమండల్ రాజకీయాలను గుర్తు చేస్తుంది. మతతత్వాన్ని సామాజికన్యాయం పదిహేను సంవత్సరాల పాటు అదుపులో ఉంచిన రాజకీయాలవి. కమండల్ ప్రాధాన్యం సంతరించుకున్న తరువాతనే సామాజిక న్యాయశక్తులు బలహీనపడ్డాయి. తద్వారా హిందూత్వ రాజకీయాలు ప్రభవించడానికి దారి సుగమమయింది. క్రింది స్థాయి వర్గాల వారి సమానత్వం, సామాజిక న్యాయ డిమాండ్లను బలహీనపరిచేందుకే బీజేపీ అయోధ్యలో రామాలయ నిర్మాణానికి పూనుకున్నది. అందుకే కారిడార్ ప్రాజెక్టునూ ప్రారంభించింది. యూపీ అసెంబ్లీ ఎన్నికలలో 40 శాతం స్థానాలు మహిళా అభ్యర్థులకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయం హిందూత్వ మహిళా వ్యతిరేక ఎజెండాపై ప్రతికూల ప్రభావం తప్పక చూపుతుంది. లౌకికవాద విలువల పరిరక్షణకు పోరాటం మహిళా హక్కుల కోసం పోరాటమే అన్న అభిప్రాయం పూర్తిగా సహేతుకమైనది. రాజకీయాలలో జెండర్ న్యాయం లౌకికవాదాన్ని కాపాడడంతో పాటు హిందూత్వను తిరస్కరిస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో చాలా సంవత్సరాల తరువాత సామాజికన్యాయం గురించి ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇది ఎవరూ విస్మరించలేని వాస్తవం. సామాజిక న్యాయ ఆకాంక్షలూ, ఆరాటాలూ బీజేపీని ప్రజాక్షేత్రంలోనూ, ఎన్నికల పోరాటంలోనూ బలహీనపరుస్తాయి. యూపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ ప్రజలను ఆశ్చర్యపరిచే విధంగా ఉంటాయి. అంతేకాకుండా అవి జాతీయ రాజకీయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసి లౌకికవాదశక్తులను ఉత్సాహపరిచి వాటిని 'భారత్ భావన' వెనుక సమైక్యపరుస్తాయి. హిందూత్వ శక్తుల పురోగతిని అడ్డుకున్న ప్రతిష్ఠ రైతులు, వెనుకబడిన కులాలు, జెండర్ న్యాయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శక్తులకే దక్కుతుంది.

## వాస్తవం

పెద్ద ఉల్క నెత్తిన పడుతుంది
ఇవాళో, ఎల్లుండో, పై వారమో
ఎప్పుడైనా ...
కాస్కో! రాత్రంతా నిద్ర నటించాలి!

బిలియనీర్లు అలౌకిక మత్తులో తూగుతుంటే
చావు బతుకుల పద్దు పుస్తకం రాస్తూ
సగటు మనిషి చెమటలు కక్కుతుంటాడు
కీ ఇచ్చిన బొమ్మలు రోజూ పేపర్ చదువుకుని
రాబోయే ఎన్నికల ఫలితాలను చర్చిస్తారు!
పదాలు భావాన్ని విడిచి
వట్టి శబ్దాలుగా దొల్లబడతాయి
పగుళ్ళు, పలవరింతల మధ్య
తెలుపు నలుపు రంగులు మారిపోతూ ఉంటాం
పగుళ్ళు, పలవరింతల మధ్య
తెలుపు నలుపు రంగులు మారిపోతూ



పదాలు భావాన్ని విడిచి
వట్టి శబ్దాలై దొల్లబడతాయి

గడ్డకట్టిన విషాదంలో మరేం వినబడదు
ప్రతి ఇంట్లో ఉండే ఈగల మోత
వినబడకుండా తగ్గించిన ధరలకు
బట్టలు కొనుక్కోమని ప్రకటనల హోరు!

సమాజం ఏటవాలుగా దూసుకొచ్చే శకటం
కాలం అన్నీ మింగేసే మంత్రి
వేసే ఒక్క అడుగుకే
అంతా మారాలని భ్రమించే పౌరుడే బంటు!
ఆశ పోయినా కలలు ఊరిస్తుంటే
ప్రైస్ టాగ్ ఉన్న పార్శిల్‌లో
ఇంకా తెరవని తలుపు దగ్గర
దేహభాగాలు పడుంటాయి!

# తుర్కయంజాల్ గడ్డమీద ఎరుపు ఎక్కిన జెండా

ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ లో జరిగే రాష్ట్ర మహాసభ పురస్కరించుకొని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ సిపిఎం పార్టీ మరింత ఉధృతం చేయాలని ప్రజా సమస్యలపైన ఉద్యమించాలని కార్మిక కర్షక కులను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాల వైపు అడుగులు వేసే విధంగా పోరాటం మొగ్గు చూపే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఈ మహాసభలు ఈరోజు జరగబోయే రాష్ట్ర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు గత మూడు సంవత్సరాల వ్యవధి కాలంలో పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేయాలని మనం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి అనేకమందికి ఉద్యోగాలు చేస్తున్నటువంటి కార్మికులకు రక్షణ కల్పిస్తూ పోరాట ఫలితంగా ఉద్యోగులు కనీస వేతనం ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులు ఆశా వర్కర్లు టీచర్స్ ప్రభుత్వ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు సింగరేణి గనుల్లో కార్మికులకు వ్యవసాయ కార్మికులకు దున్నేవాడిదే భూమి కావాలంటూ పోరాటం చేసిన ఈ ఎర్రజెండా పేదల పక్షాన నిలబడుతుందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలేని ప్రభుత్వం ఈ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కువ విధంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు ఒక వైపు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తిప్పి కొట్టి ఛాయ వాళ్ళ ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్ణయం ఈరోజు రైతుల పైన లాఠీచార్జ్ చేసి సంవత్సరకాలం పాటు ధర్నాలు చేస్తే న్యాయం చేయలేని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కానీ ఉద్యమాల దేశ వ్యాప్తంగా రైతులు ఢిల్లీలో ధర్నాలు చేస్తే ప్రభుత్వం అడ్డుకుని ఎంతో మందిని పొట్టన పెట్టుకుంది బిజెపి ప్రభుత్వం రైతులకు అండగా కమ్యూనిస్టు పార్టీ అండగా నిలిచారు అందుకే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విధంగా ఎర్రజెండా ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచింది రైతులకు న్యాయం చేయలనీ కొట్లాడింది అని చెప్పుకోవచ్చు ఈ తెలంగాణ రాష్ట్రంలో మూడెకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ ఎక్కడో మారుమూల గ్రామాలలో ఒక్కరు ఇద్దరు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిమన్నరు అని ఆయన అన్నారు కానీ ఈ రోజు మూడెకరాల భూమి పేదలకు పంచాలని అన్యాక్రాంతంగా ఉన్న మిగులు భూమిని టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గడిస్తుందని పేదలకు కనీసం భూమి పంచలేని స్థితి ఈ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం గెలిచిన రోజులనుంచి ఇంతవరకు ఉద్యోగాలు కల్పించ లేని పరిస్థితి కనీసం 3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని మాట మార్చిన కేసీఆర్ ఉన్న ప్రగతి భవన్ కూలగొట్టి కోట్లు గడించడం కోసం ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు ఇక చూస్తూ ఊరుకోం రాబోయే రోజుల్లో ఎర్ర జెండా ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం






చేస్తుందని పేదల ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ఉంటుందని అని అదేవిధంగా ఈ తెలంగాణలో రేపు రాబోయే రోజుల్లో గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం ఉధృతంగా ఉంటాయని తమ్మినేని అన్నారు. ఈ మహాసభలకు హాజరైన సిపిఎం పార్టీ ఆలిండియా నాయకులు ప్రకాష్ కరత్, పొలిట్బ్యూరో సభ్యులు వి రాఘవులు, రాష్ట్ర నాయకులు బి వెంకట్, చెరుపల్లి సీతారాములు, పుణ్యవతి, సారంపల్లి మల్లారెడ్డి, శ్రీనివాసరావు, జాన్ వెస్లీ, జ్యోతి, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, అరుణ్, పోతినేని, సాయిబాబా,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ్ ఖేడ్ బిటి రోడ్ల మరమ్మతుకు 6.88 కోట్లు మంజూరు

హైదరాబాద్ 23 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: గ్రామీణ రోడ్లకు మహర్దశ. ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని బిటి రోడ్ల మరమ్మతులకు 6.88 కోట్లు మంజూరు చేయించిన ఖేడ్ శాసన సభ్యులు.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి రోడ్లు వర్షాల కారణంగా పూర్తిగా పాడైపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో వర్షాలు కూడా ఎక్కువగా కురిసిన విషయం విదితవే. మరమ్మతు కొరకు పలుమార్లు ప్రతిపాదనలు తయారు చేసి పరిపాలన ఆమోదం కొరకు పంపడం జరిగిందన్నారు. జివో.15 ద్వారా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో 6.88 కోట్ల రూపాయలతో 12 వివిధ బిటి రోడ్లకు మరమ్మత్తు పనులు మంజూరు అయినట్లు స్థానిక శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రకటించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని వివిధ బిటి రోడ్లు అధిక వర్షాల కారణంగా పాడైనందున స్థానికులు పలుమార్లు శాసనసభ్యుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి పలు మార్లు తీసుకువెళ్లడం జరిగింది. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నియోజకవర్గ పరిధిలోని 27.52 కిమీ రోడ్లకు గాను దాదాపు 6.88 కోట్ల రూపాయలతో రోడ్డు మరమ్మత్తు పనులను మంజూరు చేయించారు. కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద మరియు శంకరం పేట్ (అ)మండలాల్లో మంజూరైన బిటి రెన్యువల్ రోడ్ల వివరాలు ఈ విధంగా-

కంగ్టి మండలం-

1.పిడబ్ల్యుడి రోడ్డు నుండి రాసోల్ వయా ముర్ కుంజాల్ వరకు 4.3 కి.మీ- 110 లక్షలు.

మనూరు మండలం-

1. ఎన్.హెచ్ 161బి పిడబ్ల్యుడి రోడ్డు నుండి దోసపల్లి వరకు - 1.67 కిమీ 43.05 లక్షలు.
2. పంచగామ పిడబ్ల్యుడి రోడ్డు నుండి మగ్దుమ్ పూర్ వరకు వయా రాణాపూర్, తుంనూర్ - 8.05కిమీ - 195.75 లక్షలు.
3. ఎన్.హెచ్ 161బి పిడబ్ల్యుడి రోడ్డు నుండి రాణాపూర్ వయా మాయికోడ్ - 1.35కిమీ - 109.25 లక్షలు.
4. ఎన్.హెచ్ 161బి పిడబ్ల్యుడి రోడ్డు నుండి బెల్లాపూర్ వయా బాదల్ గాం - 1.98 కిమీ- 32.70 లక్షలు.

నాగల్ గిద్ద మండలం-

1. కరస్ గుత్తి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కర్ణాటక బార్డర్ వరకు వయా ఉదయ్ పూర్,గౌడ్ గాం జన్ వాడా 2కిమీ-40 లక్షలు.
2.పిడబ్ల్యుడి రోడ్డు నుండి పూసల్ పాండ్ వరకు 0.68 కిమీ 13.80 లక్షలు.
3.కరస్ గుత్తి పిడబ్ల్యుడి రోడ్డు నుండి గోప్యనాయక్ తాండ వరకు 2.16 కిమీ 37.24 లక్షలు.

శంకరం పేట్ (అ) మండలం-

1.ఆర్.అండ్.బి రోడ్డు నుండి కొత్తపేట వరకు 3.36 కిమీ 67 లక్షలు.
2.ఆర్.అండ్.బి రోడ్డు నుండి శివాయిపల్లి వరకు 0.41 కిమీ 8 లక్షలు.
3.ఆర్.అండ్.బి రోడ్డు నుండి ఉత్తులూరు వరకు 0.71 కిమీ 14 లక్షలు.
4.ఆర్.అండ్.బి రోడ్డు నుండి తాండ వయా విరోజ్ పల్లి వరకు 0.85 కిమీ 17 లక్షలు.




నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బిటి రెన్యువల్ రోడ్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, సహకరించిన మంత్రులు హరీష్ రావు మరియు ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరఫున శాసనసభ్యులు మహారెడ్డి భుపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## మండలంలో విజృంభిస్తున్నా కరోనా



జన్నారం రూరల్, జనవరి 23, ప్రజాపాలన: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రిలో ఆదివారం పదకొండు కరోనా కేసులు నమోదైనాయని మండల వైద్యురాలు సునితా తెలిపారు. వైధ్యురాలు తెలిపిన వివరాలప్రకారం. మధ్యాహ్నం 51 మందికి కరోనా పరీక్షలు చేశామని వారిలో 11 మందికి కరోనా పాజిటివ్ గా నిర్ధారించడం జరిగిందని అమె అన్నారు., జన్నారం మండలంలో కరోనా తీవ్రతా ఎక్కువగా ఉందని మండల ప్రజలు భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు దరించాలని కోరారు. గడిచిన తొమ్మిది రోజులుగా జన్నారం మండలంలో నమ్మెదవుతున్న కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 44 కు చేరుకుంది అమె తెలిపారు.

## మండల కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు దిశ దినకర్మ హాజరు



మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధిమధిర పట్టణంలో ఇటీవల గుండెపోటుతో చనిపోయిన లిచలసాని సుబ్బారావు దశదిన కర్మ కు హాజరై లిసుబ్బారావు గారిలి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుమారుడు లిచలసాని గురునాగ్ పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరంశెట్టి కిషోర్‌లి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి సైదాల్లిపురం సర్పంచ్ లిపులిబండ్ల చిట్టిబాబులి లిగడ్డం రమేష్ కర్నాటి అశోక్,నాని, శాస్త్రి ,మైలవరపు చక్రిలి , తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అవయవ,శరీరదాత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరం నాగేశ్వరావు.. సుబ్బారావు దిశ దిన కర్మ కు హాజరు



మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం దిశా దినకర్మ హాజరై ఇద్దరు అంధులకు చూపు ఒసగే నిమిత్తం, దివంగత చలసాని సుబ్బారావు నేత్రాలను కార్నియాలుసమర్పించిన సందర్భంను పురస్కరించు కుని, వారి కుమారుడు గురునాగ్ ను, ఖమ్మం నేత్రనిధి వారు మెమెంటో, ప్రశంసాపత్రం లతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు సుబ్బారావు దిశ కర్మ హాజరై వారి కుమారుడు కు నేత్రదానం చేసినందుకు ప్రశ్నాపత్రం %ఎవఎవత్‌శీ% అందజేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, తెలంగాణా నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు, నేత్రనిధి బాధ్యుడు నాగేశ్వర రావు, యెస్.వెంకటేశ్వరరావు, గడ్డం రమేష్, గడ్డం శ్రీనివాస రావు, కర్నాటి అశోక్, చెరుకూరి కృష్ణారావు, తులసిరామ్, దివంగత సుబ్బారావు గారి బంధు మిత్రులు పాల్గొన్నారు: మాధవరపు నాగేశ్వరరావు, మధిర.

## కరోనా సోకిన బాధితులకు నిత్యావసర సరుకులు బియ్యం

### పంపిణీ చేసిన మారిశెట్టి వెంకటేశ్వరరావు!!



పాలేరు జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన మన మున్నూరు కాపు సంఘం ముద్దు బిడ్డలు వేనేపల్లి ధనలక్ష్మీ,వేనేపల్లి ఉదయ్,వేనేపల్లి జ్యోతి ముగ్గురికి కరోనా సోకిన విషయం తెలుసుకుని, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల గాంధీ కి విషయం తెలియ పర్చగా,ఆయన వెంటనే స్పందించి మన మున్నూరు కాపు సంఘం ముద్దు బిడ్డ నాగ సాయి నిర్వాహకులు ఎం వి రాజశేఖర్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు ఎం వి రాజశేఖర్ అందించిన ఆర్థిక సహాయాన్ని మున్నూరు కాపు సంఘం పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామం వెల్లి కరోనా సోకిన ముగ్గురు బాధితులకు నిత్యావసర సరుకుల, బియ్యం, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు, పండ్లు వారికి అందించారు.ఈ సందర్భంగా కరోనా సోకిన బాధితులకు ఆర్థిక సహాయం అందించిన నాగ సాయి నిర్వాహకులు %వీ ఎ% రాజశేఖర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం నాయకులు పువ్వాల్ల అజయ్ బాబు, తోట శ్రీను, కందికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కిక్కిరిసిన మేడారం

మేడారం: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం ఆదివారం కిక్కిరిసిపోయింది. భక్తులు వేలాదిగా తరలివచ్చి వనదేవతలను దర్శించుకున్నారు. మహాజాతరకు ముందస్తు మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల వద్ద తలనీనాలు సమర్పించుకున్నారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ఐటీ కమిషనర్ బాలకృష్ణ, బీజేపీ నాయకుడు తీన్మార్ మల్లన్న వనదేవతలను దర్శించుకున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు లక్షలకు పైగా భక్తులు మేడారాన్ని సందర్శించారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుని కుటుంబాన్ని పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నాయకులు




మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మున్నూరు కాపు సభ్యులుపట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు శంకర్ శెట్టి సూర్యనారాయణ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని ఆదివారం నాడు మధిర మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలోమందడపువెంకటనారాయణ,పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,చలమాల శ్రీనివాసరావు,దనిశెట్టి భాస్కర్ రావు,అన్నెం గోపాల్రావు,కళ్యాణపునాగరాజు, రామకృష్ణ,శంకర్ శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత నేతాజీ ని స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం, మంచి పాలన కోసం పోరాడాలి: రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 23 ) :మాదాపూర్ డివిజన్ బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జన్మదినం " పరాక్రమ్ దివస్ " సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది , ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన రవి కుమార్ యాదవ్ మరియు బీజేవైఎం నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి , పరాక్రమ దివాస్ జరుపుకుంటున్నాం, భారత స్వాతంత్ర్య సమర వీరులలో అగ్రగణ్యుడు, పుట్టుకే గాని మరణం లేని మహావీరుడు ,అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో,తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు ఎల్లప్పటికీ ప్రేరణగా నిలుస్తారు.మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ , 1923 లో అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, గాంధీజీ మరియు మరికొంతమంది నాయకులు అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే ఆయనతో విభేదించి, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ గారు, స్వాతంత్ర్య పోరాటంలో 11 సార్లు జైలుకు వెళ్లిన పట్టు వదలని మాహా నాయకుడు, రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం కావడంతో ఆంగ్లేయులను దెబ్బ తీయడానికి ఇదే సువర్ణవకాశమని భావించారు. యుద్ధం ప్రారంభం కాగానే కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాన్‌లో పర్యటించారు. జపాన్ సహాయంతో యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికుల తో 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఏర్పాటు చేశారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నేతాజీ జరిపిన పోరాటం వారికి ముచ్చెమటలు పట్టించింది, భారత్‌కు ఆయుధాలతో పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత నేతాజీకే చెందుతుంది. నేతాజీ జనరల్ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో సింగపూర్, మలేషియాల్లోని భారత జాతీయ సైనికదళానికి జీవం పోశారు. భారత్ జాతీయ సైనిక దళ దాడుల దాటికి తట్టుకోలేక బ్రిటిష్ సైన్యం కుదేలయింది, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారికి స్వామి వివేకానంద గారి స్ఫూర్తి తో ఏ రోజు వెనకడుగు వేయలేదు, నేతాజీ సుభాస్ చంద్రబోస్ 1945 ఆగస్టు 18 న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో కనుమరుగై పోయారు, అని అన్నారు , కావున యువత నేతాజీ గారిని స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం , మంచి పాలన కోసం పోరాడాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్. రాష్ట్ర నాయకులు జ్ఞానేంద్ర ప్రసాద్ .మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ బీజేవైఎం ప్రెసిడెంట్ ఆనంద్, శ్రీధర్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీశైలం కురుమ . జితేందర్. నవీన్ రెడ్డి, రమేష్ రెడ్డి. ఆకుల నరసయ్య,చక్రి పాల్గొన్నారు





## మొలుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



రాయికల్ , జనవరి 23(ప్రజాపాలన ప్రతినిధి):రాయికల్ పట్టణం లో మూడు బొమ్మల చౌరస్తా లో పరాక్రమ్ దివస్, సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో మొలుగు శ్రీకాంత్,సాగర్,శ్రీకాంత్,హరిచందన్,విజయ్,వివేక్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన యూత్ రామాజిపేట ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



రాయికల్ , జనవరి 23(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గ్రామ చౌరస్తా లో గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీ సి ఆకుల మహేష్,యూత్ కన్వీనర్ కోల రాజు,కోతకొండ రవి,రాజశేఖర్,నాగరాజు, ఆనంద్, రాములు, రంజిత్,రాజు దొర,భారత్,వెంకటేష్,రాజు,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణ పెయింటర్స్ కు ఐడి కార్డులు పంపిణీ



మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి :లిమధిర మధిర మున్సిపల్ పరిధిలో ఆదివారం ఉదయం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన పెయింటర్స్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీలర్స్ వచ్చే పెయింటర్స్ కి ఐడి కార్డులు పంపిణీ చేశారు పెయింటింగ్ వర్కర్లు గత ఎన్నో సంవత్సరాల నుండి వారి జీవనాధారం పెయింటింగ్ పనితో ముడిపడి జీవనం గడుపుతున్నారు గత కొన్ని నెలలుగా ఒక యూనియన్ ఏర్పడి ఒక కమిటీ వేసుకొని లిపల్లె పోగు బుజ్జి అధ్యక్షతన ఈ రోజున శ్రీరస్తు కళ్యాణమండపం లో సమావేశమైనారు మధిర పట్టణ పెయింటింగ్ యూనియన్ అను పేరుతో ఈ రోజున ఈ యూనియన్లో సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఐడి కార్డులు జారీ చేసినారు అలాగే ఎవరైనా పెయింటర్ యూనియన్ లోకి చేరాలి అంటే సభ్యత్వం తీసుకొని నమోదు చేసుకోగలరు మన కార్మికులకు ఎన్నో లాభాలు ఉంటాయని అలాగే ఒక ఐడి కార్డు వలన గుర్తింపు లభిస్తుంది కాబట్టి మీరు ఎక్కడైనా పని చేసుకోవడానికి వీలుగా ఉంటుంది ఈ ఐడి కార్డు వలన మనకి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పెట్టిన పదకాలకు కూడా ఈ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లిమధిర పట్టణంలోలి లిఉన్న పెయింట్ షాప్లి లిడీలర్ల ను అందరునీ పిలిచిలి లిపెయింటర్ లందరూలి లిఘనంగా సన్మానించారులి లిఈ కార్యక్రమంలో దాదాపుగా లి200లి లిమంది ఈ సమావేశానికి హాజరు అయ్యి యూనియన్ కి సంబంధించిన కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

## పంచాయతీ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఉపేందర్



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 23 (ప్రజాపాలన, ప్రతినిధి): గ్రామపంచాయతీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఏఐటి యుసి)జిల్లా అధ్యక్షుడు భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్ అధ్యక్షతన లో పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా (జిపిడబ్ల్యుయు) జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 45 వేల మంది కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పంచాయతీ అభివృద్ధి చేయడంలో ప్రజల ఆరోగ్యాలు కాపాడడంలోను కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ ప్రస్తుతం వారిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరమైన కార్మికులను నియమించారని, జీవో నెంబర్ 51రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ,సౌకర్యం కల్పించాలని, పని చేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల 5 న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం నేడు 24న జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచ్ లందరికీ,27వ తేదీన ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపీటీసీ లకు వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రెబ్బెన మండల కార్యదర్శి వెంకటేష్,శంకర్, నాయకులు వసంత్, సంతోష్, అంజయ్య, రవీందర్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు మరియు విలేకరులకు క్రికెట్ మ్యాచ్



కొడిమ్యాల, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో దివంగత ప్రియతమ నాయకులు పూడూరు ఎంపీటీసీ కీ.శే. శ్రీ అనుమాండ్ల రాఘవరెడ్డి(రఘు) స్మారక క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా 22.01.2022 శనివారం రోజున మండల ప్రజాప్రతునిధులకు మరియు పత్రికావిలేఖరుల మధ్య (పొలిటికల్ టీం %జం% ప్రెస్ క్లబ్ టీం) జరిగిన క్రికెట్ మ్యాచ్ లో ప్రజాప్రతినిధుల జట్టు విలేఖరుల జట్టుపై గెలుపొందింది. ఈ మ్యాచ్ లో గాడిచెర్ల శ్రీకాంత్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ధి మ్యాచ్ గా నిలిచారు. ఈ మ్యాచ్ లో ప్రజాప్రతినిధుల జట్టు తరపున సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణారావు కొడిమ్యాల సింగిల్విండో ఛైర్మెన్ రాజనర్సింగరావు వైస్ ఎంపీపీ ప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మంచి రెడ్డి నరసింహారెడ్డి రైతు ను నాకు న్యాయం చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్ పల్లి పరిధిలో ఉన్న భూమిలో సర్వే నెంబర్ 282 లో 1 ఎకరా 4 గుంటల భూమి ఎలిమినేడు గ్రామానికి చెందిన ఎం. నరసింహ్మారెడ్డి అనే వ్యక్తి 2014 లో కొనుగోలు చేసి రాతి కడీలతో ఫెన్సింగ్ వేయిచుకోవడం జరిగిందని తెలిపారు. గత కొన్ని రోజులుగా పోరెడ్డి నరసింహారెడ్డి, అతని తనయుడు పోరెడ్డి రాజేందర్ రెడ్డి, అనే వ్యక్తులు కొంత మందితో కలిసి నాపొలంతో ఎలాంటి సంబంధం లేకున్నా రాతి కడీలు విరగొట్టడం జరిగిందని ఆరోపించారు. అన్యాయంగా నా భూమి లోకి వచ్చి కబ్జా చేయాలని చూస్తున్నారని అనేకసార్లు సర్వే నిర్వహణకు రమ్మన్నా పొంతనలేని సమాధానాలు చెబుతూ దాట వేస్తూ భూఆక్రమాలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమి కి సంబంధించిన ధృవీకరణ పత్రాలు అన్ని కరెక్ట్ గా నావద్ద ఉన్నాయని ఎక్కడైనా ఎవరికైనా చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, ఎం. నరసింహ్మారెడ్డి తెలిపారు. ఇలా నా పొలంలోని కడీలను దౌర్జన్యం తో ముక్కలు ముక్కలుగా చేసి నన్ను బెదిరిస్తున్నందువల్ల పోలీసులను ఆశ్రయించానని ఆయన తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారని, విచారణ చేసి తగున్యాయం చేస్తామని చెప్పారని నరసింహ్మారెడ్డి తెలిపారు.

## యువత నేతాజీ ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### చిన్నారులతో మొక్క నాటిన సమ్మయ్య



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 23) :సుభాష్ చంద్రబోస్ 125 జయంతి సందర్భంగా 3 సంవత్సరాల ఇటికాల నవ నిత తో అడవి తంగేడు పూల మొక్క వరంగల్ జిల్లా. మండలం. నెక్కొండ గుండ్ర పల్లి గ్రామం లో వన ప్రేమికుడు సమ్మయ్య మొక్కలు నాటడం జరిగింది. సమ్మయ్య మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా సుభాష్ చంద్రబోస్ ఆలోచనా విధానాలు ప్రతి ఒక్క విద్యార్థులకు చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో మహనీయులను గుర్తు చేసుకొని కాసర్ల గగన శ్రీ , బిర్రు నిత్య శ్రీ, బిర్రు దివ్య శ్రీ తో ఆదివారం రోజు మొక్కలు చిన్నారులతో నాటడం జరిగిందని అన్నారు .భారత స్వాతంత్ర్య సమర వీరులలో అగ్రగణ్యుడు, పుట్టుకే గాని మరణం లేని మహావీరుడు ,అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో,తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు ఎల్లప్పటికీ ప్రేరణగా నిలుస్తారు అని మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో 11 సార్లు జైలుకు వెళ్లిన పట్టు వదలని మాహా నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని నేటితరం యువత సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం గా నడవాలని వన ప్రేమికుడు సమ్మయ్య ఈ సందర్భంగా తెలిపారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## ఆలయంలో హూండిని ఎత్తుకెళ్లిన దొంగలు



జన్నారం రూరల్ జనవరి 23 ప్రజాపాలన: మండలలోని చింతలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయములో బక్తులు కానుకలు సమర్పించుకునే హూండిని శనివారం రాత్రి దొంగలు ఎత్తుకెల్లినట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఈవిషయంపై పిర్యాదు స్వీకరించిన ఎస్సై పి, సతీష్ కెసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తుమన్నాట్లు తెలిపారు. అదేవిధంగా హనుమాన్ దేవాలయములో ఉన్న హూండిని ఎత్తుకెల్లిన దొంగలను గుర్తించి శిక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కప్పపహాడ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించన గ్రామ సర్పంచ్ సామల హంసమ్మా యాదగిరిరెడ్డి,ఉప- సర్పంచ్ మహమ్మద్ మునీర్



ఇబ్రహీంపట్నం జనవరి తేది 23 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండల పరిధిలో కప్పపహాడ్ గ్రామంలో గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కెపిఎల్ -3 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ఆదివారం గ్రామ సర్పంచ్ సామల హంసమ్మా యాదగిరిరెడ్డి,ఉప- సర్పంచ్ మహమ్మద్ మునీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ క్రికెట్ క్రీడాకారులు,టోర్నమెంట్ నిర్వాహకులతో కలిసి టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ సామల హంసమ్మా యాదగిరిరెడ్డి, ఉప- సర్పంచ్ మహమ్మద్ మునీర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న యువకులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి టోర్నమెంట్ విజయవంతం చేయాలని రానున్న రోజుల్లో క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సామల శ్రీనువాస్ రెడ్డి, తెరాస పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ నిట్టు జగదీశ్వర్,టిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి గ్రామ కో -ఆప్షన్ సభ్యులు ఉడతల సతీష్ గౌడ్,యువజన నాయకులు బూడిద రాఘవేందర్ రెడ్డి,యాలల జైపాల్ రెడ్డి,,బీజేవైఎం నాయకులు శ్రీశైలంమ్,పల్లపు రమేష్ టోర్నమెంట్ నిర్వాహకులు శివ గౌడ్,పవన్ గౌడ్,నిట్టు శ్రీనివాస్,సుదీర్ రెడ్డి,బుట్టి అశోక్,వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు,క్రికెట్ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో 26 తారీకు జరిగే మెగా రక్తదాన శిబిరానికితలసేమియా వ్యాధి బారిన పడిన లిచిన్నారుల సహాయార్థం మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 26 వ తేదీ ఉదయం 10 గంటలకు %బఎవీ% స్కూల్ నందు మెగా రక్తదాన శిబిరాన్నిలి నిర్వహించ తలపెట్టినాము. కోవిడ్ నేపధ్యంలో తలసేమియా బాధిత లిచిన్నారులకు రక్తం దొరక్క చాలా ఇబ్బంది పడుతున్నారు.లి మధిర స్విమ్మర్స్ సభ్యులు, మధిర పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు లిమానవతా దృక్పథంతో స్పందించిలి ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తలసేమియా బాధిత లిచిన్నారుల జీవితాలలో వెలుగులు నింపాలనిలి కోరుతున్నాము. స్విమ్మర్స్అసోసియేషప్రకటనలో తెలిపారు.

## ఇంటింటికి ఫీవర్ సర్వే పరిశీలన



రాయికల్, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి):రాయికల్ మండలం లోని భూపతిపుర్,రామాజిపెట తదితర గ్రామాలలో ఇంటింటికి జరుగుతున్న ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని రాయికల్ తహసిల్దార్ కుందారపు మహేశ్వర్ పరిశీలించారు. ఇంటింటికి వెళ్ళి ఫీవర్ సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేసుకొని ఫీవర్ లక్షణాలు కనిపించిన వారిని గుర్తించి వారికి మందులు ఇవ్వాలని అలాగే వాక్సినేషన్ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని గ్రామాల్లో తిరిగే సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు,వీఆర్వో లు వీఆర్ఏ లు పాల్గొన్నారు.

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



రాయికల్, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండల కేంద్రం లో ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి సంద్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి కులకర్ణి సాయినాథ్,జగిత్యాల జిల్లా వనవాసి కన్వీనర్ కార్తీక్, మహేష్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

ఆముదపు దీపం, ఆ తరువాత కిరోసిన్ దీపాల వెలుగులో రాత్రి చదువుకో మంటూ పురమాయించేది. మాతో పాటు తాను పనిచేస్తూ, బీడీలు చేస్తూ మెళకువతో వుండేది.

కాగా అదే సమయంలో పేడ కోసం, పిడకల కోసం, చిలకలు కొట్టిన పండ్ల కోసం తిరిగినప్పుడు దొరికిందంతా మాదే. చిలకలు తిన్న కాయలు దోరగా, తియ్యగా వుంటాయి. స్కూలు ఎప్పుడు తీస్తారా అని ఎదురు చూసేవాళ్లం. తెల్లవారి లేచి గబగబా తయారై స్కూలు గేటు తీయకముందే అక్కడ తయారుగా ఉండేవాళ్లం. స్కూలు అంటే అంత ప్రేమ. స్కూలు అంటే ఒక గొప్ప సమాజంగా, గొప్ప అవకాశంగా ఆనందానుభూతులను, వ్యక్తిత్వ వికాసాన్ని, స్నేహాలను పెంచింది.

జగిత్యాల్లో చేనేత మగ్గాలు, రంగుల అద్దకం బాగా సాగేది. మా క్లాస్‌మేట్స్ అలిశెట్టి రాజమురళి (విద్యుత్‌శాఖలో రిటైరయ్యారు) అలిశెట్టి గోపాలకిషన్ (మార్క్‌ఫెడ్‌లో రిటైరయ్యారు). యింటిలో నూలుకు రంగుల అద్దకం సాగేది. వాళ్ళ తాతను అలిశెట్టి బావయ్య అని కాకుండా కోళ్ల బావయ్య అని పిలిచే వాళ్ళు. కోళ్ళ వ్యాపారం చేయడం వల్ల ఆ పేరు స్థిరపడింది. అతని రంగులద్దిన చేతులు అన్ని రంగులు కల్సి నల్లని నలుపులో ఉండేవి. అలిశెట్టి ప్రభాకర్ ఈ యింట పుట్టినవాడే. అతడు మా క్లాస్‌మేట్స్ కన్నా పదేళ్ళు చిన్నవాడు.

చిన్నప్పుడు పచ్చగరుకలు, చిన్నవడ్లు, నల్లవడ్లు మొదలైన వడ్లుండేవి. హంస రకం వచ్చాక అవి కనుమరుగై ఇపుడసలు లేకుండానే పోయాయి.

మా ఇంటి ముందు కూరగాయల పాదులతో పాటు తులసి మొక్కలు, గణపత్రి మొక్కలు పెంచేది అమ్మ. ఉట్టి మీద పాలు, పెరుగు, రొయ్యలు కుండలో పెట్టి దాచేవాళ్లం. పిల్లులు, ఎలుకలు, కుక్కలు, కోళ్లు, చీమలు పట్టకుండా ఇలా జాగ్రత్తలు తీసుకునే వాళ్లు. వర్షాకాలంలో మా ఇంటి సమీపంలోని బొందల్లో నీరు నిలిచి నీళ్లలో కప్పలు చేరేవి. రాత్రి వందలాది కప్పలు రకరకాల శబ్దాలు చేసేవి. ఆ శబ్దాలు భయంకరంగా వుండేవి. రాత్రిళ్లు చీకట్లో ఒంటెలు పోవడానికి భయం వేసేది.

నల్లగుట్టకు వెళ్ళి ఎర్రపుట్ట మన్ను తవ్వి తేవడం, సీతాఫల కాయలు తీసుకురావడం, ఏడాదికోసారి ఇల్లును నీళ్ళు పోసి మట్టిని తలకింద చేసి కొత్త మట్టి వేసి దిమ్మసతో మల్లం చేసి సమతలం చేసుకోవడం మాకు ఎంతో ఆనందంగా వుండేది.

ఏటా ఆషాఢ మాసంలో తొలి వర్షాల తర్వాత ప్రకృతి పచ్చదనంలో వన భోజనాలకు వెళ్ళడం. పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు చలి బోనాలు, బెల్లబువ్వ, వట్టి చేపల కూర బోనాలు తీయడం. కల్లు, మాంసం అందరూ కలిసి తాగడం, తినడం... జంధ్యాల పౌర్ణమి నాడు కొత్త మొలదారాలు కట్టుకోవడం. తాత, మేనమామ కొత్త జంధ్యాలు తొమ్మిది పోరలు సొంతంగా వడికిన నూలుతో వేసుకోవడం... సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగేవి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఘనంగా కేతేశ్వరస్వామి కంకాలమ్మ జాతర ప్రారంభం



జన్నారం రూరల్ జనవరి 23 ప్రజాపాలన:- మండలంలోని పోన్కల్ గ్రామపంచాయతి పరిధిలోని వీర్ల గుట్టపై కొలువైన కేతేశ్వరస్వామి కంకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో జాతర ఘనంగా ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జాతరను పురస్కరించుకుని దేవస్థానంలో ఉన్న స్వామి అమ్మవార్లకు వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు., జన్నారం మండలంతో పాటు వివిధ మండలాలు జిల్లాల నుంచి అదిక సంఖ్యలో వచ్చిన భక్తులు దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు దర్శించుకొని పూజలు చేశారు. , కోవిడ్ కావడంతో దూర దూరంగా వుంటూ మాస్కులు దరించి జాగ్రత్త పాటించారు., జాతర కావడంతో జన్నారం మండలం కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో పూర్తిగా అధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది.

# కోటమర్పల్లిలో ఘనంగా నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు





వికారాబాద్ బ్యూరో 23 జనవరి ప్రజాపాలన : ఆంగ్లేయులపైకి దూసుకొచ్చిన ఒక బుల్లెట్ సుభాష్ చంద్రబోస్ అని కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుండి భారతీయుల్ని, భారతదేశాన్ని రక్షించుకొనుటకు భారతీయుల్ని సమర పోరాట సైనికులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ అని కొనియాడారు. 1879 జనవరి 23న ఒరిస్సాని ఖాట్లాలో జన్మించారని స్పష్టం చేశారు. తల్లి ప్రభావతి బోస్, తండ్రి జానకీనాథ్ అని వివరించారు. చిన్న నాటి నుండి విద్యారంగంలో చురుకైన వాడని ఉద్ఘాటించారు. నేతాజీ శ్రీరామకృష్ణ పరమహంస ఆధ్యాత్మిక మార్గంలో పయనించారని చెప్పారు. 1919లో తత్వ శాస్త్రంలో డిగ్రీని పొందారని గుర్తు చేశారు. నేతాజీ ఇంగ్లాండుకు బయలుదేరిన సమయంలో పంజాబ్ లోని జలియన్ వాలా బాగ్ లో దురదృష్టకర సంఘటన జరిగిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ లు, రఘుపతి రెడ్డి, అనంత్ రెడ్డి, జైహింద్ రెడ్డి, రమేశ్ గౌడ్, శ్రీశైలం, కె.నర్సింహ్మా, బిచ్చన్న, మొగులయ్య, వార్డు మెంబర్లు, యువజన సంఘాల నాయకులు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

### జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండలం లోని రహ పెల్లి గ్రామములో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ తో కలిసి, యువత ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువత కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత క్రీడలలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ఈ పోటీల ద్వారా యువకులలో స్నేహ భావం పెరుగుతుందన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 25 పైగా టీములు ఉన్నట్లు పోటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరి మంగ, సర్పంచ్ శ్రీనివాస్, రుకుం ప్రహ్లాద్, నాయకులు రాము గౌడ్, గడ్డల సురేష్, కోట వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్,జనవరి23, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం రోజున మంచిర్యాల లోని లక్ష్మీనగర్ నందు జాగృతి కార్యాలయం లో సుభాష్ చెంద్రబోస్ 125 వ జయంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి జిల్లా అధ్యక్షులు లింగంపల్లి ప్రేమ్ రావు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సంద్భంగా మాట్లాడుతూ సుభాష్ చెంద్రబోస్ స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారిని గడగడ లాడించి స్వతంత్ర సమరంలో ప్రముఖ పాత్ర పోషించారు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి సాహితీ జిల్లా అధ్యక్షులు దుర్గం రాజేశం గౌడ్ జాగృతి జిల్లా నాయకులు మల్లేశం గారు భూక్యా రాజన్న గారు పాల్గొన్నారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



ఎర్రుపాలెం జనవరి 23 ప్రజా ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో ఆదివారం నాడు బనిగండ్లపాడు గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిజంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం ఈనాడు ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచిందని, దేశం కోసం చావడానికి సాహసం చేయకపోతే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిది? మనమంతా నిజమైన భారతీయులు గా మసలుకోవాలని, క్షణం సేపు కూడా భవిష్యత్తు పట్ల విశ్వాసాన్ని కోల్పోవద్దు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, ఎన్నం సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి వెంకట రెడ్డి, రామిరెడ్డి, ఎన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీసం శ్రీనివాసరావు, సిలీవేరు వెంకటేశ్వర రావు, నంద్రు వెంకయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెూమియో హాస్పటల్ ను సందర్శించిన కర్ణాటక సిద్దవైద్యనిపుణులు శ్రీ రామాచార్య పండిట్, అబ్దుల్ అజీ



మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సావిత్రి హెూమియోపతి ఆయుర్వేద హాస్పిటల్ సందర్శించారు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య సిద్ధ నిపుణులు శ్రీ రామాచార్య పండిట్, అబ్దుల్ అజీమ్ లు మధిర ఆత్కూర్ బైపాస్ రోడ్ లోని కుందా సావిత్రి సేవాసమితిని సందర్శించడం జరిగింది అని హెూమియో హాస్పిటల్ నిర్వాహకులు శ్రీ సంక్రాంతి శ్రీనివాసరావు, హెూమియో, సంప్రదాయ ఆయుర్వేదిక్ వైద్యులు శ్రీ చావా భానుప్రసాద్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా సిద్ద వైద్యులు రామాచార్య పండిట్ మాట్లాడుతూ చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో హెూమియో హాస్పిటల్ నిర్వహించడంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తూ హాస్పిటల్ నిర్మాణం చేసిన కుందా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలోఆయుర్వేద వైద్యానికి ఉపకరించే మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు సిద్ధావైద్యులు అబ్దుల్ అజీమ్, హెూమియో సంప్రదాయ ఆయుర్వేదిక్ వైద్యులు చావా భాను ప్రసాద్, హెూమియో హాస్పిటల్ సిబ్బంది బొగ్గవరపు హరీష్, కుటుంబ రావు, అంచె హరీష్ , మేడేపల్లి శ్రీనివాసరావు, ఖాసీం, కస్తూరి త్రివేణి, తాళ్లూరి రిషిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన వరుణ్ కుమార్



సారంగాపూర్, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన రాచకొండ గంగవ్వ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆదివారం రోజున సారంగాపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కంచర్ల నరేష్ అంజి బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

## మధిర మున్సిపాలిటీ లో 19వ వార్డు కౌన్సిలర్ మాధవి ఆధ్వర్యంలో జ్వరం సర్వే



మధిర జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధిఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం మరియు పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశాల తోటిలిలిమధిర మున్సిపల్ చైర్మన్ లత జయకర్ మరియు కమిషనర్ అంబటి రమాదేవి గారు సూచనలతో టిమధిర మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ ధీరవత్. మాధవి ఆధ్వర్యంలోలి బంజారకాలని లో ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించడం జరుగుతున్నది ప్రతి ఒక్కరూ దగ్గు జలుబు జ్వరం ఉన్న వారికి మెడికల్ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుంది కరోనా టెస్టు చెయ్యడం విస్తరిస్తున్న ది గనుక ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్కు సామాజిక దూరం పాటిస్తూ వ్యాక్సిన్ వేయించుకోని వారు తప్పనిసరిగా సెకండ్ డోస్ చేయించుకోవాల్సిందే మనవి ఈ కార్యక్రమంలో ఆర్ పి కృష్ణవేణి ఆశా వర్కర్ లీల వార్డు ఇంచార్జ్ తిరుపతి రావు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్125 జయంతి



ఇబ్రహీంపట్నం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని అన్ని గ్రామాల్లో భారత స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి, పరాక్రమ దివస్ వేడుకలను యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వర్ష కొండ గ్రామంలో బస్టాండ్ వద్ద ఉన్న సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ సేన సభ్యులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యే రవిశంకర్ త్వరగా కోలుకోవాలని పూజలు



కొడిమ్యాల, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలోఆదివారం రోజున రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్ కరోనా నుండి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో మళ్లీ తమ సేవలు అందించాలని ఆయురారోగ్యాలతో ఉ ండాలని తెరాసమండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రసాద్, కొ ఆప్షన్ సభ్యులు నసీరొద్దీన్, ఆర్ బి ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేశం, తెరాస యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెల్ల మహేష్, వాణిజ్య సెల్ మండల అధ్యక్షుడు రాగి రఘు నందన్ ,కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, నాయకులు బైరి వెంకటి, మొగిలి పాలెం శ్రీనివాస్ ,కొలకాని సత్యం,చెల్ల లక్ష్మణ్,దీకొండ శేఖర్, కొలాపురం రమేష్, మొగిలి రాకేష్, శేఖర్ కాయిత రాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో జ్వరం సర్వే చేస్తున్న టీమ్ లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




మధిర జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ముర మున్సిపల్ కమిషనర్ పలు వార్డు కౌన్సిలర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పరిశీలించి మున్సిపాలిటీ పరిధిలోనీ పలు వార్డులలో జరుగుతున్న ఇంటింటి జ్వరం సర్వే చేస్తున్నా సర్వే టీమ్ లను పరిశీలించి వారికి తగు సూచనలు ఇస్తున్న కమీషనర్ రమాదేవి గారు. దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి మెడికల్ కిట్లు పంపిణీ చేయలని, పేషంట్ లకు తగు జాగ్రత్తలు తెలపాలని సర్వే టీమ్ లకు తెలపడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు, సామాజిక దూరం పాటిస్తూ రెండు డోస్ ల వ్యాక్సిన్ వేయించుకోని వారు తప్పనిసరిగా రెండు డోస్ లు వేయించాలని, కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిన వారిని హెూం ఇసోలేషన్ లో ఉండాలని వారికి తెలియజేయాలని సర్వే టీమ్ లకు తెలుపడం జరిగింది.

## వయసు పెరిగి అందం తగ్గినా నేనేం ఫీల్ అవ్వను



యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలిగా ఇండస్ట్రీకి పరిచయం అయిన శృతి హాసన్ కెరీర్ ఆరంభంలో చాలా ఫ్లాప్ లు ఎదుర్కొంది. మొదటి సినిమా లోనే బికిని వేసి అందరిని ఆశ్చర్యపరిచిన శృతి హాసన్ ఆ తర్వాత తర్వాత కెరీర్ లో టాప్ స్టార్ గా ఎదిగింది. హీరోయిన్ గా గబ్బర్ సింగ్ తో శృతి హాసన్ కు భారీ విజయం దక్కిన విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత మళ్లీ శృతి హాసన్ కొత్తగా కెరీర్ ను ప్రారంభించినట్లుగా స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకునేలా ఈ అమ్మడు మెప్పించింది. హీరోయిన్ గానే కాకుండా మల్టీ ట్యాలెంట్ అనిపించుకుంటూ ఎప్పటికప్పుడు తన స్టార్ డమ్ ను పెంచుకుంటూ వెళ్తున్న శృతి హాసన్ చాలా బోల్డ్ గా మాట్లాడటం మాత్రమే కాకుండా ఆమె పనులు కూడా చాలా బోల్డ్ గా ఉంటాయి అనడంలో సందేహం లేదు.క స్టార్ హీరో కూతురు అంటే కొన్ని హద్దుల్లో ఉండాలి అనే అభిప్రాయం ఉంటుంది. కాని హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కొత్త లో బికినీ వేసి ఆ తర్వాత నటిగా తనను తాను నిరూపించుకుంటూ వచ్చింది. హీరోయిన్ గా ఎంత ఎదిగినా కూడా తన మ్యూజిక్ ఇంట్రెస్ట్ ను మాత్రం కనబర్చుతూనే వచ్చింది. మ్యూజిక్ షో లను కంటిన్యూ చేస్తూ షో లు ఇస్తూ వస్తున్న ఈ అమ్మడి పుట్టిన రోజు సందర్భంగా ఒక జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించింది. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన సమయంలో నేను మ్యూజిక్ కోర్స్ చేస్తున్నాను. ఆ సమయంలో నాకు ఎలాంటి నటన మెలకువలు తెలియవు. అయినా కూడా నేను నటించాను అంది. మురుగదాస్ దర్శకత్వంలో నటించిన సెవెన్త్ సెన్స్ సినిమా సమయంలో చాలా విషయాలు నేర్చుకున్నట్లుగా చెప్పుకొచ్చింది. ఇక వయసు పెరుగుతున్న క్రమంలో కొందరు హీరోయిన్లు తమ అందం గురించి ఆందోళన చెందుతూ మరింతగా అందం కాపాడుకునేందుకు ఖర్చు చేస్తూ ఉంటారు. కాని శృతి హాసన్ మాత్రం అలా కాదని అంటోంది. వయసు మీద పడటం అనేది సహజమైన విషయం. దాన్ని ఎవరు దాచలేరు. వయసుకు తగ్గట్లుగా మనుషులు మారుతూ ఉంటారు. శారీరకంగా నాలో చాలా మార్పులు వచ్చాయి. ముందు ముందు వయసు పెరుగుతున్నా కొద్ది అందం తగ్గుతూ ఉంటుంది. అయినా కూడా నేను ఫీల్ అవ్వను. వయసు లో ఉండే రహస్యం అదే.. దాన్ని ప్రతి ఒక్కరు కూడా స్వాగతించాలి. వయసు పెరుగుతోంది.. అందం తగ్గుతోంది అనే ఆందోళన నాకు అస్సలు లేదు అంటూ శృతి హాసన్ చెప్పుకొచ్చింది. ఇలా అందం పై పెద్దగా శ్రద్ధ లేని హీరోయిన్స్ చాలా అరుదుగా ఉంటారు. ఆ జాబితాలో శృతి హాసన్ ముందు ఉంటుందని ఆమె తాజా వ్యాఖ్యలు నిదర్శణం.

## జెంటిల్ మేన్ 2.. ఏ.ఆర్.రెహమాన్ ని కొట్టేలా?




మరకతమణి ఎం.ఎం.కీరవాణి సుదీర్ఘ కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు సంగీతం అందించారు. ఇండియన్ సినిమా హిస్టరీని తిరగరాసిన బాహుబలి ఫ్రాంఛైజీకి ఆయనే సంగీత దర్శకుడు. ఇప్పుడు సంచలనాలకు రెడీ అవుతున్న ఆర్.ఆర్.ఆర్ కి మరకతమణి బాణీలందించారు. ఇదే కేటగిరీలో మరో భారీ చిత్రానికి ఆయన ఆఫర్ అందుకున్నారు. పాపులర్ నిర్మాత కెటి నిర్మిస్తున్న జెంటిల్ మేన్ 2 చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందించనున్నారు. ఆ మేరకు కేటీ అలియాస్ కుంజుమోన్ ఆదివారం నాడు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ట్విటర్ లో నిర్మాత కేటీ సంగీత దర్శకుడిని సత్కరిస్తున్న ఫోటోను పోస్ట్ చేస్తూ ఇలా అన్నారు. భారతీయ సినిమా దిగ్గజం ఎంఎం కీరవాణి గారు నా జెంటిల్ మన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న జెంటిల్ మేన్ 2కి సంగీత దర్శకుడిగా ఉంటారని నేను గర్వంగా ప్రకటిస్తున్నాను.. అన్నారు. అలాగే ఆయన మూవీ ప్రమోషన్స్ లో భాగంగా గోల్డ స్కీమ్ ని ప్రకటించారు. నిర్మాత ట్విట్టర్ లో అభిమానుల కోసం ఒక పోటీని ప్రకటించారు. తన చిత్రానికి సంగీతం అందించే ప్రముఖ సంగీతకారుడిని అంచనా వేయమని అభిమానులను కోరాడు. # హ్యాష్ ట్యాగ్ తో సంగీత దర్శకుడి పేరును సరిగ్గా ట్వీట్ చేసిన వారిలో ముగ్గురు అదృష్టవంతులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి బంగారు నాణెం బహుమతిగా ఇస్తామని నిర్మాత తెలిపారు.ప్రభుదేవా నటించిన కాదలన్.. వినీత్ -అబ్బాస్ నటించిన ప్రేమదేశం (కాదల్ దేశం) సహా తమిళంలో అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మించిన కుంజుమోన్ జెంటిల్ మేన్ తో శంకర్ని దర్శకుడిగా పరిచయం చేసిన ఘనత పొందారు. 1999 తర్వాత సినిమాలను నిర్మించడం మానేసిన ఈ నిర్మాత ఇటీవలే తన బ్లాక్ బస్టర్ జెంటిల్ మన్ చిత్రానికి సీక్వెల్ తీస్తానని రీసెంట్ గా ప్రకటించాడు. ఇప్పుడు నిర్మాత జెంటిల్ మేన్ 2 తారాగణాన్ని ఎంపిక చేస్తున్నారు. టెక్నికల్ టీమ్ ఎంపికలో భాగంగా సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ని తొలి పేరుగా ప్రకటించారు. శంకర్ జెంటిల్ మేన్ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ అద్భుతమైన సంగీతం అందించారు. ఇప్పుడు అంతకుమించి కీరవాణి సంగీతాన్ని సృజించాల్సి ఉంటుంది. ఏ.ఆర్.రెహమాన్ ని కొట్టేలా? ఆయన ప్రయత్నిస్తారనే అభిమానులు అంచనా వేస్తున్నారు.

## బాలయ్యను పట్టాలెక్కించడమంటే చిరూని పక్కన పెట్టడమేనా?

రచయితగా బీవీఎస్ రవికి మంచి పేరు ఉంది. ఇటీవల నటుడిగా కూడా స్పీడ్ పెంచుతూ వెళుతున్నాడు. 'ఆహా'లో 'అన్ స్టాపబుల్' టాక్ షోకి సంబంధించి ఆయన పార్టిసిపేషన్ ఉంది. ఈ షోను చిరంజీవితో కాకుండా ప్రొఫెషనల్ గా రైవల్ కాంపౌండ్ కి చెందిన బాలకృష్ణతో ఈ షోను అల్లు అరవింద్ గారు చేయడం ఎలాంటి సంకేతాలను ఇస్తుందనుకోవాలి" అనే ప్రశ్న తాజా ఇంటర్వ్యూలో ఆయనకి ఎదురైంది. అందుకు రవి మాట్లాడుతూ .. " ఇలాంటి ప్రయోగాలు చేయడమనేది అల్లు అరవింద్ గారికి అలవాటే. గీతా ఆర్ట్స్ పై ఆయన ఇంతకుముందు యార్లగడ్డ సుప్రియతో ఒక సినిమా చేశారు .. అది వేరే కాంపౌండ్ కదా.అలాగే ఇంతకుముందు నాగేశ్వరరావుగారితో 'మెకానిక్ అల్లుడు' చేశారు. నాగచైతన్యతో '100% లవ్' చేశారు. అలాగే గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై పెద్ద సంఖ్యలో వేరే హీరోలతో సినిమాలు చేస్తున్నారు. 'ఆహా'లో అల్లు అరవింద్ గారిది కీ రోల్ అయినప్పటికీ ఆయన ఒక్కడే కాదు గదా. ఆయన ఒక ప్రధానమైన పార్ట్నర్ అంతే. అక్కడ అంతా కలిసే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతూ ఉంటుంది. అరవింద్ గారు నిర్మాత .. డిస్ట్రిబ్యూటర్ .. తండ్రి .. బావ మరిది .. మేనమామ .. ఇన్ని వ్యాపారాలు .. వ్యాపకాలు ఉన్నాయి ఆయనకి. అలాంటి ఆయనను ఒక కట్టప్పను చేసేయడం .. ఆయనను తక్కువ చేసినట్టుగా అనిపించింది నాకు. అల్లు అరవింద్ గారి కాంపౌండ్ లోనే పెద్ద సూపర్ స్టార్ ఉన్నాడు. అలాగే చిరంజీవి గారి కాంపౌండ్ ఎంత పెద్దదంటే వాళ్లంతా కూడా సెల్ఫ్ స్టైల్ తో ఆల్రెడీ ఆపరేట్ అవుతున్నారు. అరవింద్ గారి కనుసన్నలలో కాకుండా వాళ్లంతా వాళ్ల పనులను చేసుకుంటున్నారు. అదలా ఉంచితే బాలకృష్ణగారి కుటుంబానికీ .. అరవింద్ గారి ఫ్యామిలీకి 40 ఏళ్ల నుంచి పరిచయం ఉందనే వాక్యంతోనే 'అన్ స్టాపబుల్' మొదలైంది. బాలకృష్ణగారితో అల్లు అరవింద్ గారి ఈ షోను ఎనౌన్స్ చేసినప్పుడు నేను కూడా షాక్ అయ్యాను. ఆ తరువాత నేను అరవింద్ గారు కలిసి 'భోళా శంకర్' షూటింగ్ ఓపెనింగ్ కి వెళ్లాము. చిరంజీవిగారికి తన ప్రతి సినిమా ఫస్టు డే కి అల్లు అరవింద్ గారితో కలిసి లంచ్ చేయడం అలవాటు. ఆ సమయంలో అక్కడ చాలామంది నిర్మాతలు ఉన్నారు. చిరంజీవిగారు .. అల్లు అరవింద్ గారు ఎప్పటిలానే ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఈ షోకి బాలకృష్ణగారితో పాటు మరో ఇద్దరినీ అనుకోవడం జరిగింది. ఆ ఇద్దరూ ఎవరనేది మాత్రం ఇప్పుడు అప్రస్తుతం" అంటూ చెప్పుకొచ్చాడు.



## నా వాళ్లే నన్ను మోసం చేశారు: సీనియర్ నటి



తెలుగు తెరపై కేరక్టర్ ఆరిస్టుగా మంచి క్రేజ్ సంపాదించుకున్నవారిలో సుధ ఒకరుగా కనిపిస్తారు. అక్క.. వదిన .. అమ్మ పాత్రలకి కూడా గ్లామర్ ను తీసుకొచ్చిన నటి ఆవె. సుదీర్ఘమైన కెరియర్లో ఆమె తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు. సీనియర్ హీరోయిన్లు కేరక్టర్ ఆర్టిస్టులుగా గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ తట్టుకుని నిలబడటం ఆమె టాలెంట్ కి నిదర్శనం. ఇప్పటికీ కూడా ఆమె కేరక్టర్ ఆర్టిస్టుగా ఫుల్ బిజీ. రీసెంట్ గా తానే ప్రధాన పాత్రగా 'మాతృదేవోభవ' అనే సినిమా చేశారు. తాజా ఇంటర్వ్యూలో ఆమె ఆ సినిమాతో పాటు తన వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నారు."ఇన్నేళ్ల కెరియర్లో బాగానే సంపాదించాను .. కానీ చాలావరకూ పోగొట్టుకున్నాను. ఇక్కడ స్వీట్ షాప్ పెడితే మా వాళ్లే నన్ను మోసం చేశారు. ఢిల్లీలో మా బ్రదర్ తో కలిసి హోటల్ పెడితే బాగానే నడిచింది. దాంతో అక్కడే మరో హోటల్ పెట్టాము. మొత్తం నష్టం వచ్చేసి మునిగిపోయాము. చివరికి ఎలాగో ఈత కొట్టుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాము. చాలాకాలం పాటు నేను హైదరాబాద్ లోనే ఉన్నాను. కొన్ని కుటుంబ సమస్యల వలన చెన్నైకి రావలసి వచ్చింది. మా అబ్బాయి యూఎస్ లో ఉంటాడు. వాడి దారి వాడు చూసుకున్నాడు.మా అమ్మాయి ఇక్కడ జాబ్ చేస్తుంటుంది .. అందువలన తనకి తోడుగా నేను ఇక్కడ ఉండిపోవలసి వచ్చింది. మా అమ్మగారు పోయి 15 ఏళ్లు అయిపోయింది .. కొడుకులు ఉన్నప్పటికీ మా నాన్నకి వాళ్ల సపోర్టు దొరకలేదు. నలుగురు అన్నయ్యలు .. ఒక తమ్ముడికి మధ్య నేను ఉన్నాను. మాకు ఆస్తిపాస్తులు బాగానే ఉండేవి .. మా నాన్నగారు కేన్సర్ బారిన పడటం వలన ఆ ట్రీట్మెంట్ కి అంతా పోయింది. దాంతో బంధువులంతా కూడా మమ్మల్ని దూరం పెట్టారు. ఆ సమయంలో అనేక కష్టాలు పడుతూ మా అమ్మ మమ్మల్ని ఒకదారికి తీసుకుని వచ్చింది.చిత్రమేమిటంటే మా నాన్నగారికంటే ముందే మా అమ్మ పోయారు. అప్పుడు కూడా నేను అంతగా బాధపడలేదు. మా నాన్న పోయిన తరువాత నాకు లైఫ్ ఏంటనేది తెలిసొచ్చింది. అందరూ దూరం పెట్టినప్పుడు మా అమ్మకి ధైర్యం చెప్పి .. ఆమె తల ఎత్తుకునేలా చేశాను. ఆ విషయాన్ని నేను గర్వంగా చెప్పుకోగలను. మా నాన్న ఉన్నంతవరకూ మాకు తోడు ఉందనే ధైర్యం ఉండేది. ఆయన పోయిన తరువాత అది కూడా లేకుండా పోయింది. ఒంటరి లైఫ్ అంటే ఏమిటో నాకు ఇప్పుడు తెలిసింది. మా అబ్బాయి .. మా వారు కూడా యూఎస్ లో హ్యాపీగా వాళ్ల బ్రతుకు వాళ్లు బ్రతుకుతున్నారు. నేను నా పిల్లల గురించి ఏడవడం లేదు .. మా వారి గురించి ఏడవడం లేదు. రేపటి రోజున వాళ్లకి అదే పరిస్థితి వస్తుంది. అది చూడటానికి నేను ఉండను .. ఇదీ లైఫ్. అందరూ పోయారు .. అన్నీ పోయాయి .. కానీ అక్కడి నుంచే ధైర్యం మొదలైంది. మా అమ్మాయికి పెళ్లి అయింది . మనవరాలితో నేను హ్యాపీగా ఉన్నాను. నాకు ఎప్పుడు కోపం వచ్చినా నేను ఆర్గ్యూ చేయను. ఎవరు ఎంత పెద్ద గొడవ చేసినా నేను మాట్లాడాను. మౌనాన్ని మించిన వెపన్ లేదు" అని ఆమె చెప్పుకొచ్చారు.

### కీర్తి సురేష్ "గుడ్ లక్ సఖి" ట్రైలర్ విడుదల కి సిద్ధం!

కీర్తి సురేష్, ఆది పినిశెట్టి, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నగేష్ కుకునూరు దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం గుడ్ లక్ సఖి. ఈ చిత్రం ను జనవరి 28 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు అందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను షురూ చేయడం జరిగింది. ఇప్పటికే ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు విడుదల అయి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం కి సంబంధించిన ట్రైలర్ ను జనవరి 24 వ తేదీన ఉదయం 10:11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఒక పోస్టర్ ద్వారా వెల్లడించడం జరిగింది. వర్త్ ఏ షాట్ మోషన్ ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని సుధీర్ చంద్ర పాదిరీ నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989